ప్రజాశక్తి

శుక్రవారం 24 జనవరి 2025 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ప్రజల వైద్యులు శేషారెడ్డి..!

జీవితమంతా పేదల సేవలోనే ..

పుచ్చలపల్లి సుందరయ్య...డాక్టర్ రామచంద్రారెడ్డిల ఆదర్శాలకు అంకితమై, జీవితాంతం పేద ప్రజలకు డాక్టర్ జెట్టి శేషారెడ్డి వైద్య సేవలందించారు. ప్రజా వైద్యులుగా ప్రజలకు గుర్తుండిపోయారు. డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల ఆశయాలే ఊపిరిగా శేషారెడ్డి చివరి వరకు పనిచేశారు. ఆయన చూపిన నిస్వార్థపు సేవా బాటలోనే ఆస్పత్రి వైద్యులు ఇప్పటికీ పనిచేస్తున్నారు. మరణాంతరం డాక్టర్ శేషారెడ్డిపేరుపై నెల్లూరు నగరంలో ఏర్పాటుచేసిన డాక్టర్ శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం ఎందరికో సేవచేస్తుంది...

డాక్టర్ శేషారెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

డాక్టర్ శేషారెడ్డి ...ఈ పేరు వైద్యరంగంలో ఇప్పటికీ చరిత్రే... పేదలకు నిస్వార్థంగా చేయడంలోనూ, ప్రజా వైద్యం అందించడంలోనూ ఆయనది ప్రత్యేక శైలి. 1930 మార్చి 10న కోవూరులో రామచంద్రారెడ్డి, కామమ్మ దంపతులకు శేషారెడ్డి జన్మించారు. ఈ కుటుంబంలో ఐదుగురు మగ పిల్లలు, ఒక ఆడబిడ్డ ఉన్నారు. సొదరులు డాక్టర్ దశరధరామిరెడ్డి కమ్యూనిస్టుపార్టీలో చురుగ్గా పాల్గొనేవారు. ఆయన ప్రోత్సహంతో డాక్టర్ శేషారెడ్డి, జక్కా వెంకయ్య కమ్యూనిస్టుపార్టీ పట్ల ఆకర్షితులయ్యారు.. పుచ్చలపల్లి సుందరయ్య, జక్కా వెంకయ్య, శేషారెడ్డి బందువులు. శేషారెడ్డికి ఇంజినీర్ కావాలని ఆశ. ఆయనకు మెడిసన్ సీటు వచ్చింది. అందరూ కలిసి ఆయనను ఒప్పించారు. మద్రాసు మెడికల్ కాలేజీలో శేషారెడ్డి చేరారు. 1946 తెలంగాణా సా యుధ పోరాటం జరిగింది. ఆ సయమంలో శేషారెడ్డి పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. జక్కా వెంకయ్యను ఒప్పించారు. 1956లో డాక్టర్ పూర్తి చేసిన ఆయన డాక్టర్ రామచంద్రారెడ్డితో కలిసి వైద్యునిగా జీవితం ప్రారంభించారు. తన ఆస్తిని అమ్మిపార్టీకి విరాళం అంద జేశారు డాక్టర్ శేషారెడ్డి వృత్తిలోనే కాకుండా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ఉదయం ఆసుపత్రి, సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఉండేవారు. డాక్టర్ రామచంద్రారెడ్డి మరణానంతరం డాక్టర్ శేషారెడ్డికి పెద్ద దిక్కుగా మారారు. ఎక్కడా వైద్యశాల ప్రతిష్ట తగ్గనీయలేదు. పేదలకు ఏ చిన్న రోగమొచ్చినా తొలుత డాక్టర్ రామ చంద్రారెడ్డి ఆసుపత్రికి, అందులో డాక్టర్ శేషారెడ్డి తొలిసారి గుర్తుకు

వచ్చేవారంటే అతిశయోక్తి కాదు. కేవలం వైద్యులుగానే మిగిలిపోలేదు. జిల్లాలో జరిగిన సామాజిక, పార్టీ, ఉద్యమాల్లో కీలకంగా ఉండేవారు. ప్రజా ఉద్యమాలకు పునాది వేశారు. 1986లో పార్టీ కేంద్ర న్యాయకత్వంలో మాట్లాడి కలకత్తాలో సదస్సు ఏర్పాటు చేశారు. వైద్య రంగంలో ఒక విప్లవం తీసుకొచ్చారు. ఎందరో యువ డాక్టర్లును సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా మలచారు. అభ్యుదయ మేధావులను ఒక్కటి చేయడానికి తనవంతు కృషిచేశారు. 1988 ఫిబ్రవరి 28న విజయవాడలో సదస్సు ఏర్పాటుచేసి ఒక వేదిక తయారుచేశారు. అదే ప్రస్తుతం సైన్స్ రంగంలో ఉన్న 'జనవిజ్ఞానవేదిక' రాష్ట్రంలో జరిగిన అక్షరాస్యత ఉద్యమంలో తొమ్మిది జిల్లాలకు ఆయన బాధ్యత వహించారు. సారా వ్యతిరేక ఉద్యమానికి రూపం తెచ్చింది. ▶ 2లో

మహాసభల ఉద్యమ గీతాల సీడీని ఆవిష్కరిస్తున్న వి శ్రీనివాసరావు, తదితరులు

ప్రజా చైతన్యానికి పాటలే ప్రాణం

- ❍ మహాసభల ఉద్యమ గీతాల సీడీ ఆవిష్కరణ
- ❍ మూడ్రోజులు సాంస్కృతికోత్సవాలు
- ❍ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజా చైతన్యానికి పాటలు ప్రాణమని మహాసభల సందర్భంగా ఆవిష్కరించిన గీతాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. గురువారం డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో నిర్వహించిన సీడీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజా నాట్య మండలి జిల్లా కమిటీ రూపొందించిన ఉద్యమ గీతాల సీడీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీతాలు సిపిఎం రాష్ట్ర మహాసభను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, కమ్యూనిస్టుల భావాల ప్రచారానికి తోడ్పడుతాయన్నారు. సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలు ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో నగరంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నామన్నారు. ఏ కార్యక్రమం జయప్రదం కావాలన్నా సాంస్కృతిక, కళా రంగం ప్రాముఖ్యత ఎంతగానో ఉంటుందన్నారు. మహాసభల చివరి రోజు ఫిబ్రవరి మూడవ తేదీన నగరంలో నిర్వహిస్తున్న మహాప్రదర్శన, సభను జయప్రదం చేయాలని జిల్లా ప్రజలకు, ప్రజాతంత్ర వాదులకు పిలుపు నిస్తున్నామన్నారు. నగరంలో మహాసభలు ప్రారంభం అయ్యే రోజు నాటికి రాష్ట్రంలోని నాలుగు ప్రాంతాలనుంచి పతాక యాత్రలు నెల్లూరు నగరానికి చేరుకుంటాయన్నారు. మొట్ట మొదటిది విశాఖ పట్టణం నుంచి విశాఖ ఉక్కు పరిరక్షణే ధ్యేయంగా, విశాఖ ఉక్కు పరిశ్రమ స్థాపన కోసం ప్రాణాలు త్యాగం చేసిన 32 మంది అమరవీరుల స్మారకం తోటి ▶ 2లో

రెడ్‌క్రాస్ ఛైర్మన్‌గా వాకాటి విజయ్‌కుమార్ రెడ్డి

ఎన్నిక నిర్వహిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-నెల్లూరు

రెడ్ క్రాస్ ఛైర్మన్ గా వాకాటి విజయ్ కుమార్ రెడ్డి, వైస్ ఛైర్మన్‌గా చామర్తి జనార్ధన్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కలెక్టర్ ప్రతినిధిగా జిల్లా రెవెన్యూ అధికారి జె .ఉదయ భాస్కరరావు ఎన్నిక కార్యక్రమం గురువారం ఆయన ఛాంబర్లో నిర్వహించారు. 9 మంది కమిటీ సభ్యులు హాజరయ్యారు. ▶ 2లో

మహిళలకు సమాన హక్కులు ఉండాలి ▶ 8లో

మౌలిక వసతుల కల్పనకు చర్యలు ▶ 8లో

సామాజిక ఉద్యమాల కేంద్రం 'సింహపురి' ▶ 5లో

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కవాతు నిర్వహిస్తున్న రెడ్ షర్ట్ వలంటీర్లు ▶ 8లో

కొనసాగుతున్న సిపిఎం ప్రచారం

నిందితుడు అరెస్టు

రూ. 2.64 లక్షల సొత్తు స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి సింధు ప్రియ

ప్రజాశక్తి-నెల్లూరు :విలాసవంతమైన జీవన విధానానికి అలవాటు పడి దోపిడీలు చేసి పోలీసుల కళ్లు కప్పి తప్పించుకొని తిరుగుతున్న నిందితుడు గోపిశెట్టి సునీల్‌ను దర్గామిట్ట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి రూ. 2 లక్షలా 64 వేలు విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. గురువారం నగర డిఎస్‌పి పి.సింధుప్రియ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్న సమాచారం తోపాటు, చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్న వివరాలు వెల్లడించారు. నగర డిఎస్‌పి మాట్లాడుతూ దర్గామిట్ట పోలీసు స్టేషన్ పరిధిలో రాత్రి సమయంలో ఇళ్ల తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడిన కేసులకు సంబంధించి దర్యాప్తు ప్రారంభించామన్నారు. దర్యాప్తులో భాగంగా ప్రత్యేక బృందాల విచారణ, సాంకేతిక సహాయంతో దర్యాప్తు ముమ్మరం చేశామన్నారు. దర్యాప్తులో భాగంగా పాత నేరస్తుడైన గోపిశెట్టి సునీల్ గురువారం కొండా యపాళెం గేటు సెంటర్ ప్రాంతంలో అను మానాస్పదంలో తిరుగుతుండగా పోలీసులు అదుపులోకి తీసుకోని విచారణ చేపట్టగా అసలు వ్యవహారం బయటపడిందన్నారు. ఈ నిందితుడిపై దర్గామిట్ట పోలీసు స్టేషన్ పరిధిలో ఇప్పటికే నాలుగు కేసులు నమోదై ఉన్నట్లు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసు కోవడం, చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభను కనపరిచిన దర్గామిట్ట పోలీసు స్టేషన్ ఇన్స్‌పెక్టర్ ఎం.రోశయ్య,సిబ్బందిని అభినందించారు.

ప్రజల వైద్యులు శేషారెడ్డి..!

మొదటి పేజీ తరువాయి

వెనుకఉండి సూర్పి ఇచ్చిన వ్యక్తుల్లో శేషారెడ్డి ముఖ్యులు. 1992లో నెల్లూరు రెడ్‌క్రాస్ సంస్థను పునరుద్ధరణ చేశారు. 1996లో బ్లడ్ బ్యాంక్‌ను పూర్తి చేశారు. కొందరు దీనిని సొంతం చేసుకోడానికి ప్రయత్నం చేస్తే శేషారెడ్డి దానిని తిప్పికొట్టారు. నెల్లూరు నగరంలోని ఐఎఎ భవన నిర్మాణంలోనూ ఆయన కృషి ఉంది. బంధువుల స్థలాన్ని ఐఎంఎ హాలు నిర్మాణానికి విరాళంగా ఇప్పించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాధమిక వైద్యం అందించాలనే ఆశయంతో ఆయన ఏజెన్సీ ప్రాంతానికి చెందిన యువతీ, యువకులకు ఆరోగ్య తరగతులు నిర్వహించారు. వీరిలో అనేక మంది ప్రస్తుతం ఆర్‌ఎంపి డాక్టర్లుగా పనిచేస్తున్నారు. హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఏర్పాటులనూ శేషారెడ్డి కీలక భూమికి పోషించారు. తమ ఆసుపత్రి సిబ్బందికి నిత్యం రాజకీయ తరగతులు నిర్వాహిస్తూ, ప్రజలకు ఎలా సేవచేయాలో చెప్పిన గొప్ప సామాజిక వైద్యులు శేషారెడ్డి! ఎంతో ఆరోగ్యంగా ఉన్న ఆయన ఆనార్యోగంతో 2008 జూన్ 12న చెన్నయ్‌లో మృతి చెందారు. అంతిమ యాత్రలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. మరణాంతరం నెల్లూరునగరలోని అపోలో ఆసుపత్రి సమీపంలో నిర్మించిన డాక్టర్ శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం ఎందరికో ఉపయోగపడుతోంది. డాక్టర్ శేషారెడ్డి ప్రజలకు దూరమైన ఆయన పేదలకు అందించిన సేవలను అప్పుడు, ఇప్పుడు. ఎప్పుడు గుర్తించుకుంటున్నారు.

రెడ్‌క్రాస్ చైర్మన్‌గా వాకాటి విజయ్‌కుమార్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

తొలుత రెడ్ క్రాస్ సెక్రటరీ మస్తానయ్య చైర్మన్ ,వైస్ చైర్మన్ పేర్లను ప్రతిపాదించవలసిందిగా సభ్యులను కోరారు.చైర్మన్ పదవికి వాకాటి విజయ్ కుమార్ రెడ్డి పేరును గునుపాటి ప్రసాద్ రెడ్డి ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అలాగే వైస్ చైర్మన్ పదవికి చామర్తి జనార్ధన్ రాజు పేరు ను కలిగిరి శ్రీహరి ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు .ప్రస్తుతం ట్రజరర్ గా వ్యవహరిస్తున్న సురేష్ కుమార్ జైన్ ను కొనసాగించాలని సభ్యులు తీర్మానించారు. అనంతరం ఎన్నికైన చైర్మన్,వైస్ చైర్మన్ లను సభ్యులు అభినందించారు.చైర్మన్ పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేయడం వల్ల,కొంతమంది సభ్యులను తొలగించడం వల్ల ఈ ఎన్నిక జరిగిందని డి ఆర్ ఒ తెలిపారు.

ఆటో స్టాండ్ ఏర్పాటు

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ నియోజకవర్గం పరిధిలోని 31 డివిజన్ అక్కచెరువుపాడు ప్రాంతంలో టిడ్కో ఇళ్ల సమీపంలో నూతనంగా సిఐటియు ఆటో స్టాండ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు బి నాగేశ్వర్ రెడ్డి, ఆటో కార్మిక సంఘం రూరల్ కార్యదర్శి మల్లా సుధాకర్ ,ఆటో స్టాండ్ గౌరవ అధ్యక్షులు జి మల్లికార్జున , ఆటో స్టాండ్ అధ్యక్షులు చంద్ర ,కార్యదర్శి ఆదయ్య, శ్రీను ,మస్తానయ్య ఆటో కార్మికులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :జాతీయ బాలిక దినోత్సవ సందర్భంగా క్షేత్ర కార్యాలయం, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, భారత ప్రభుత్వం, నెల్లూరు ఆధ్వర్యంలో గురువారం పొదలకూరు రోడ్డులోని బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో క్షేత్ర ప్రచార సహాయకులు పి. హరికష్ణ, ఎపిడబ్ల్యుజే రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్, న్రాయవాది రమాదేవి పాల్గొని మాట్లాడారు.ఇంకా ప్రధానో పాధ్యాయులు ఏ.జ్యోతిర్మయి మాట్లాడారు.

సుభాష్ చంద్రబోస్ జయంతి

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని కష్ణ చైతన్య డిగ్రీ కళాశాలలో గురువారం నాడు సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జయంతి వేడుకలును నిర్వహించారు. ముఖ్య అతిధులుగా సెట్నెల్ సీఈఓ నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.. ముందుగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి సెట్నెల్ సీఈఓ నాగేశ్వరరావు మాట్లాడారు.

పలకలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం గొల్ల రవికుమార్ (ధర్మవరం), బొమ్మిశెట్టి శ్రీనివాసులు (శ్రీశ్రీనివాస మెడికల్ , జనరల్ స్టోర్స్)వారి సహకారంతో పట్టణంలోని స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల ఆశ్రమంలోని పిల్లలకు పలకలు బలపాలు, అల్పాహారం పంపిణీ చేశారు. ఆ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లా మాట్లాడారు. ఆల్ ఇండియా వాసవి సత్ర సము దాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యానికి పాటలే ప్రాణం

(మొదటి పేజీ తరువాయి)

ఒక యాత్ర బయల్దేరుతుందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, ఆ ప్రాంత నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ,ఈ సమస్యను రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తూ రంపచోడవరం ప్రాంతం నుంచి రెండవ యాత్ర బృందం, విద్యుత్‌రంగంలో జరుగుతున్న సంస్కరణలు, అదాని, సెకీతో జరిగిన ఒప్పందాలను వ్యతిరేకిస్తూ వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నంద్యాల నుంచి మూడవ యాత్ర బృందం, కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ స్థాపించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కడప నుంచి నాల్గవ పతాక బృందం ఇప్పటికే బయలు దేరినట్లు తెలిపారు.ఈ నాలుగు బృందాలు జనవరి 31వ తేదీ రాత్రి నాటికి నగరానికి చేరుకుంటాయన్నారు. విశాఖ నుంచి చిత్తూరు, తిరుపతి, కర్నూలు, నంద్యాల, అనంతపురం ఇలా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ బృందాలు పర్యటించి నగరానికి చేరతాయన్నారు. సిపిఎం రాష్ట్ర మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో నగరంలోని ముత్తుకూరు బస్టాండ్ వద్ద 27,28,29 తేదీల్లో మూడు రోజుల పాటు సాంస్కృతికోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. సాంస్కృతికోత్సవాలను మొదటి రోజైన 27వ తేదీన సినీ దర్శకుడు, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ప్రారంభిస్తారన్నారు. చివర రోజు ప్రముఖ వాగ్గేయకారుడు గోరేటి వెంకన్న ముఖ్యఅతిధిగా హాజరు కానున్నారన్నారు.ఈ మూడు రోజుల సాంస్కృతికోత్సవాల కార్యక్రమాలకు తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలకు చెందిన ప్రజానాట్యమండలి కళాకారులు సైతం పాల్గొంటారన్నారు. ఈ మహాసభల చివరి రోజు ఫిబ్రవరి 3వ తేదీన నగరంలో నిర్వహించనున్న బహిరంగ సభకు సిపిఎం పాలిట్‌బ్యూరో సభ్యురాలు, మాజీ ఎంపి బృందాకారత్ ముఖ్యఅతిథిగా, సిపిఎం నాయకులు బి.వి.రాఘవులు, ఎంఎ బేబి తదితరులు నగరానికి విచ్చేయనున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో రాష్ట్ర ప్రజల ముఖ్యమైన సమస్యల పరిష్కారానికి భవిష్యత్తు ప్రణాళిక రచన జరుగుతుందని, అటువంటి మహాసభల విజయవంతానికి జిల్లా ప్రజలు పూర్తిగా సహకరించాలని పిలుపు నిచ్చారు. ఈ సీడీ ఆవిష్కరణ కార్యక్రమం సాంస్కృతిక సబ్‌కమిటీ జిల్లా కన్వీనర్ మంగళ పుల్లయ్య అధ్యక్షత వహించారు.

అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని కుదిపేసిన కమ్యూనిస్టు ఉద్యమాలైన భూపోరాటం, అక్షరాస్యత ఉద్యమం, సారా వ్యతిరేక ఉద్యమం వంటి అనేక పోరాటాలు జిల్లాలో పురుడు పోసుకున్నాయని గుర్తు చేశారు. నగరంలో జరగనున్న రాష్ట్ర సిపిఎం మహాసభలు ప్రజాసమస్యల పరిష్కారానికి మరెన్నో పోరాటాల నిర్వహణకు దిక్సూచీగా నిలవబోతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. చివరగా సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ మాట్లా డుతూ కళా నైపుణ్యంతో, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారానే ప్రజల్లో చైతన్యం నిలపడం సాధ్యమవు తుందన్నారు. అందుకు ఎన్నో ఉద్యమాలు , పోరాటాలు ఉదాహరణగా నిలిచా యన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు, అంగన్‌వాడీ యూనియన్ నాయ కురాలు షేక్ రెహనాబేగం, సిపిఎం నగర కమిటీ నాయ కులు జి.నాగేశ్వరరావు, ప్రజానాట్యమండలి నాయకులు విజయ్‌కుమార్, పి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సభ్యుల

సభ్యత్వం తొలగించే అధికారం కలెక్టర్‌కు లేదు..

మాజీ మంత్రి 'కాకాణి'

ప్రజాశక్తి-నెల్లూరు

రెడ్‌క్రాస్ సభ్యుల ప్రాథమిక సభ్యత్వం తొలగించే అధికారం కలెక్టరుకు లేదని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ నేతల కనుసన్నల్లో అధికారులు పనులు చేయడం కనిపిస్తుందని, ఇప్పటికే పలు అంశాలకు సంబంధించి వివాదాస్పదం అయ్యాయని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. గురువారం నగరంలోని జిల్లా వైసిపి కార్యాలయంలో రెడ్‌క్రాస్ వ్యవహారంపై విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి నేతల కనుసన్నలలో అధికారులు పనిచేస్తున్నారన్నారు. దానికి పరాకాష్టగా సాక్షాత్తు జిల్లాకు పరిపాలన అధికారిగా వ్యవహరించేటువంటి కలెక్టర్ తీసుకుంటున్నటువంటి నిర్ణయాలు అత్యంత వివాదాస్పమ వుతున్నా యన్నారు. కలెక్టర్ స్థాయి పదవి నిర్వహిస్తున్నటువంటి అధికారి సమర్ధవంతంగా రాగద్వే షాలకు అతీతంగా పక్షపాతాలు లేకుండా వ్యవహరించాలన్నారు. జిల్లాలో అనేకమంది ఐఏఎస్ అధికారులు ప్రజలు గుర్తుపెట్టుకునే విధంగా బ్రహ్మాండంగా పని సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి అధికార పార్టీకి చెందిన వారు చెప్పిన ప్రతి ఒక్కటి 24 గంటల్లోనే కలెక్టరేట్ అమలు చేస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఏ రోజు రెడ్ క్రాస్ సంస్థలో రాజకీయం జోక్యం చేసుకోలేదని గుర్తు చేశారు. పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఎంఎల్‌సి కాక ముందు నుంచే సేవా దక్పదంతో రెడ్ క్రాస్ చైర్మన్ బాధ్యతలు స్వీకరించి నిధులు సమకూర్చడంతోపాటు సొంత నిధులు ఖర్చు చేసి కరోనా కాలంలో అనేకమంది ప్రజలకు సేవలందించారని గుర్తు చేశారు.

జిల్లా ప్రజల అవసరాలను పట్టించుకోకుండా, మంత్రి నారాయణ స్వంత లాభం కోసం కలెక్టర్ పనిచేయడం దురదష్టకరమన్నారు. కలెక్టర్ తీసుకున్న నిర్ణయాలు రెడ్ క్రాస్ ద్వారా సేవ చేయాలనుకునే వారిని నిరుత్సాహపరిచే విధంగా ఉన్నాయన్నారు. కలెక్టర్ తన నిర్ణాయలపై ఇప్పటికైనా పునఃపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. లేనిపక్షంలో న్యాయ పోరాటానికి సిద్ధమవుతామని తెలిపారు.

పలుచోట్ల ఉచిత పశు వైద్య శిబిరాలు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా ఈనెల 20 నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని పోకూరు పశు వైద్యాధికారి డాక్టర్ పులి వంశీ సూచించారు. గురువారం మండలంలోని బడేవారిపాలెం గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని రైతుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పశు పోషకలకు అత్యధిక ప్రాధాన్యత నిస్తుందన్నారు. సరిపడా నిధులు కేటాయిస్తుందన్నారు.పశువులకు ఆరోగ్యం, వాటికి వ్యాపించే వ్యాధులను పూర్తిస్థాయిలో నియంత్రించి పాడి ఉత్పత్తిని పెంపొందించడమే ఈ ఉచిత పశువైద్య శిబిరాల ప్రధాన ఉద్ధేశ్యమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సచివాలయం పశు వైద్య సహాయకులు టి అశోక్, డి చౌడయ్య, గ్రామరైతులు పొడపాటి నరసింహం, పశుపోషకులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం మండలంలో..

సైదాపురం: మండలంలోని చాగణం రాజుపాలెం, కలిచేడు, ఆర్ ఆర్ పురం,గ్రామాలలో గురువారం పశు సంవర్ధక శాఖ ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహించింది. పశుపోషకులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. సైదాపురం మండల పశు వైద్య శాల డాక్టర్ బొడ్డు ప్రసాద్, విహెచ్ఏ. మహమ్మద్ యాస్మిన్ భాను, ఎ ల్ ఏ సునీల్ వర్మ, సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు :మండలంలోని నరిశెట్టివారిపాలెం , మోపాడు గ్రామాల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు గురువారం నిర్వహించారు. నరిశెట్టివా రిపాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్ ముప్పాళ్ల శ్రీనివాసరావు పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. దూడలు, గేదలకు డీవార్మింగ్ మందులు అందజేశారు. గర్భకోస వ్యాధులు ఉన్న పశువులను పరీక్షించి వాటికి మందులు అందజేశారు. కందుకూరు పశు వైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ జె. చంద్రమోహన్ మాట్లాడుతూ సూపర్ నేపియర్ పశుగ్రాసం గురించి వివరించారు. పాల దిగుబడిని ఎలా పెంచుకోవాలని తెలిపారు. వైద్యులు డాక్టర్ యస్.సుధాకర్ గేదలను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. పశు వైద్య సిబ్బంది ఎస్‌కె వెంకటేశ్వర్లు,జి. విజయ్ సాగర్, పశు వైద్య సహాయకులు సుహాస్,ప్రశాంతి చరణ్య,లోకేష్,వేణు, షాజహాన్, శోభన్ బాబు , ఎలిక. మాధవరావు , మోపాడు గ్రామ పార్టీ నాయకులు తోకల. వెంకటేశ్వర్లు రావూరు. రవి పాల్గొన్నారు.

నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ పాల్గొన్నారు. తొలుత ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేకును మంత్రి బాల వీరాంజనేయ స్వామి, ఇంటూరి నాగేశ్వరరావు కట్ చేశారు. లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ముందుగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను జరుపుతున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుని అభినందించారు. ఎంఎల్ఎ నాగేశ్వరరావు మాట్లాడుతూ తాను ఎంఎల్ఎగా ఉండటానికి ముఖ్య కారణం నారా లోకేష్ అని చెప్పారు. అనంతరం గతంలో టైలరింగ్ శిక్షణ తీసుకున్న 130 మంది మహిళలకు కుట్టు మిషన్ లను మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, ఎంఎల్ఎ ఇంటూరి అందజేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం ఉన్నారు.

త్రెడ్డింగ్ ఆర్ట్ చిత్రపటం బహూకరణ

వలేటివారిపాలెం మండలం, చెర్లోపాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు బూసి రంగయ్య కుమారులు హరిప్రసాద్, హరికుమార్ ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుపై వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఇంటూరి నాగేశ్వరరావు త్రెడ్డింగ్ ఆర్ట్ ప్రతిమను ప్రత్యేకమైన కళాకారుచే తయారు చేయించారు. ఆ చిత్రపటాన్ని గురువారం నారా లోకేష్ పుట్టిన రోజు కార్యక్రమం సందర్భంగా టిడిపి కార్యాలయం వద్ద ఎంఎల్ఎకు బహుకరించారు.

ప్రజాశక్తి - లింగసముద్రం :విద్యా శాఖా మంత్రి నారా నారా లోకేష్ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. గురువారం లింగసముద్రంలోని కోటయ్య సమాధి సెంటర్లో రాత్రి 7 గంటలకు టిడిపి మండల అధ్యక్షులు వేముల గోపాలరావు ఆధ్వర్యంలో భారీ కేక్ ఏర్పాటు చేసి కట్ చేశారు. గోపాలరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్య కర్తలకు అండగా ఉంటూ వారి అభివద్ధికి నిరంతరం కషి చేస్తున్న లోకేష్ మరెన్నో పుట్టినరోజు జరుపుకోవాలని ఆకాంక్షించారు. టిడిపి నాయకులు పొలిమేర చిన్న నాగిరెడ్డి, పూరిమిట్ల బాలకోటయ్య,కండే మాల కొండయ్య,బింకం శేషయ్య, గాలంకి ప్రసాద్,గనకనపల్లి బాలనారాయణ ఉన్నారు.

కందుకూరులో కేక్ కట్ చేస్తున్న మంత్రి డోలా, ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరరావు

In The Court of the III Addl. District Judge : Nellore

E.P. No. 735 / 2021

Arbitration Case No.350/2020

M/S Shriram City Union Finance Ltd, having its Branch Office at NELLORE-2 Rep by its GPA. Sri **P Ravindra**

- Award- Holder

Vs

1. Yaddala Penchalaiah
2. Y Chandrakala
3. Shaik Karimulla Basha - J.Drs

వేలం ప్రకటన

పై నెంబరున అవార్డు హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు 1వ జె.డి.ఆర్. తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే03-02-2025ది** న **ఉదయం 10.30 గంటల** నుండి **సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాట దారులు ఎవ్వరైనా వేలంపాటలో పాల్గొని పాటపాడుకొనవచ్చును.

SCHEDULE

SPSR Nellore District,Gudur District, Buja Buja Nellore Sub District,Nellore Municipal Corporation Limits, Kallurupalli area, Sy No.7/10 an extent of Ac 0.30 cents and Sy No.7/11 an extent of Ac.0-45 cents both total an extent of Ac.0.75 cents of land converted into house plots under a layout and in it plot bearing No.5 an extent of 28 ankanams or 187.292 sq mts **bounded on :- East :** Plot No 6, **West :** Plot No 4, **North :** Road, **South :** Plot Nos. 7 and 8, Within these an extent of 28 ankanams or 224 sq yards or 187.292 sq mts of vacent site along with right of way and all other easementary rights.

DHR Value of Rs.12,00,000/-
Amin Value of Rs.15,96,000/-
Market Value of Rs.8,90,000/-

వి.జయరామారావు, బి.ఎ., బి.ఎల్.,
అవార్డు హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

BEFORE THE III ADDL. MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL : NELLORE

M.V.O.P.No.473/2019

1. Peta Lalithamba
2. Peta Kumaraswamy (Died)

- Claimants

Vs

1. Y.Penchala Reddy
and 4 others - Respondents

Notice

To,
4. Kethi Krishna Reddy
Son of **Parandhama Reddy,**
Resident of Akbarabad Village, A.S.Peta Mandal, SPSR Nellore District. Presently residing at Reddypalem Village, Buchireddypalem Mandal, SPSR Nellore District.

Please take notice that the above claimants filed O.P. case against you and 4 others for compensation. The case is posted to 13-02-2025 for your appearance. You are required to appear before this Hon'ble Trubunal on 13-02-2025 at 10.30 A.M. either in person or an Advocate. Failing which the matter will be decided in your absence.

// By Order of the Court //
S.V.V.S.S. Durga Prasad Rao
Advocate for the Claimants, Nellore.

డాక్యుమెంట్ పోయినది

యామాల మల్లికార్జున, S/o **యామాల మస్తానయ్య,** అనునాకు చెందిన **507/29-1-2008** నెం. గల వీలునామా ఒరిజినల్ డాక్యుమెంట్ **తే.13-01-2025ది.**న నార్త్ జనతాపేటలోని జెరాక్స్ షాప్‌కు పోవుచుండగా పోయినది. కావలి బిట్-2. పరిధిలోని స.నెం. 1991రు. లోని డోర్.నెం.10-46-2రు. లోని 18 అంకణముల స్థలం లో ఉన్న 3 అంకణ ముల ఇల్లుకు సంబంధించిన వీలునామాను దొరికిన వారు నాకు చేర్చగలరు.

ఇట్లు,
యామాలమల్లికార్జున
సెల్: **8008811675**

వామ్మో..దోమలు

ప్రజాశక్తి-నెల్లూరు: పట్టణం, రూరల్ ప్రాంతాల్లో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ఇవి కుట్టడంతో విషజ్వరాలు ప్రబలుతున్నాయి. వీటి బారి నుంచి రక్షణ కల్పించాలని ఆయా ప్రాంతాల వాసులు కోరుతున్నారు.

ఫసల్ బీమా యోజన పథకం

మాట్లాడుతున్న ఎఎస్ఒ రామ్మోహన్‌రావు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

పంట కోత ప్రయోగాల ఆధారంగానే కర్షకులకు ఫసల్ బీమా యోజన పథకం వస్తుందని ఏఎస్ఓ కె.వి రామ్మోహన్ రావు అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం మండలం, రేబాల గ్రామం రైతు సేవా కేంద్రంలో ఏ ఎస్ ఓ కె.వి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో గురువారం వ్యవసాయ సిబ్బందికి పంట కోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలు, తుఫాన్లు, అధిక వర్షాల లాంటి ప్రకతి వైపరీత్యాల సమయంలో రైతులు వాటిని అధిగమించి పండించే పంటలను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ప్రతి గ్రామంలో నాలుగు చోట్ల వేరువేరు ప్రాంతాలలో ఈ ప్రక్రియను కొనసాగించాలని తెలిపారు. 25 మీటర్ల విస్తీర్ణంలో నిర్దేశిత ప్రాంతాలలో కోసిన పంటను దిగుబడి లెక్కించి పై అధికారులకు పంపాలన్నారు. వీటి ఆధారంగానే పండించిన రైతులకు ఫసల్ బీమా యోజన పథకం వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం సురేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

ఎల్‌సిడిసి సర్వే పారదర్శకంగా చేపట్టాలి

సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరుగుతోన్న ఎల్సీడీసీ సర్వేను పారదర్శకంగా చేపట్టేలా వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా అడిషనల్ డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ ఎస్‌కె ఖాదర్‌వలి అన్నారు. కోవూరు మండలం, పడుగుపాడు గ్రామంలో జరుగుతున్న ఈ సర్వే కార్యక్రమాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వే చేస్తున్న బృందం సభ్యులు ఇంటింటికీ వెళ్లి ఈ సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఎక్కడైనా స్పర్శ లేని మచ్చలుంటే అటువంటి వారిని గుర్తించి వారికి సకాలంలో తగు మందులు అందించి వారికి అంగవైకల్యం రాకుండా సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఫిబ్రవరి 2వ తేదీ లోగా ఈ ఎల్సీడీసీ సర్వే కార్యక్రమాన్ని నూరుశాతం పూర్తిచేసేలా వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్, సూపర్వైజర్లు ఎస్కే ఇలియాజ్, సత్యనారాయణ, డీపీసీ విజయ్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం

శాలువా కప్పి సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - కావలి.

ఆంధ్రప్రదేశ్ మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్‌ని జనసేన పార్టీ కావలి నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ విజయ్ కుమార్ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఈ మధ్యనే వారు మాల కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యత తీసుకున్న సంగతి తెలిసిందే. ఆయనని కలిసి కావలి నియోజకవర్గంలో ఉన్న అనేక మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేని వారికి వారి కార్పొరేషన్ ద్వారా సహాయం చేయమని కోరారు. దానికి వారు సానుకూలంగా స్పందించి ప్రభుత్వము త్వరలో నోటిఫికేషన్ ఇవ్వబోతుంది అని 3 విడతలలో విడుదల కాబోతుంది అని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తరువాత తప్పక హెల్ప్ చేద్దామని మాట ఇవ్వడము జరిగింది. వీరితో నాకు ఉన్న సాన్నిహిత్యం వలన వీరిని కావలి నియోజకవర్గంకు ఆహ్వానించామన్నారు.వారు ఫిబ్రవరి 9వ తారీకు కావలి పార్టీ ఆఫీస్ కు వస్తానని తెలిపారు అన్నారు. కావలి నియోజకవర్గంలో అత్యధిక మందికి వీరి ద్వారా సహకారాలు అందించాలని తద్వారా ఎక్కుమంది లబ్ధి పొందేవిధంగా నా వంతుగా ప్రయత్నం చేస్తానని సుధాకర్ తెలిపారు.

భావితరాలకు వేమన సాహిత్యం

పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

భావితరాలకు వేమన సాహిత్యాన్ని అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని బెజవాడ బుజ్జమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.సుజాత అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని పెద్దూరు బెజవాడ బుజ్జమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం వేమన జయంతి సందర్భంగా విద్యార్థులకు పద్య పోటీలు నిర్వహించి, అనంతపురం వేమన ఫౌండేషన్ అందజేసిన జ్ఞాపిక, పతకం, ప్రశంసా పత్రాలు ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరక్షరాస్యులకు అర్థమయ్యే రీతిలో పద్యాలు చెప్పి సమాజాన్ని జాగృతం చేసిన మహాకవి వేమన చరిత్రలో నిలిచిపోయారని గుర్తు చేశారు. వేమన పద్యాలు ప్రతి ఒక్కరూ నేర్చుకొని, భావాల్ని అవగాహన చేసుకోవడం వలన జీవితం ప్రశాంతంగా, ఆనందంగా గడుస్తోందన్నారు. కార్యక్రమంలో గిడుగు పురస్కార గ్రహీత గండికోట సుధీర్ కుమార్, తెలుగు ఉపాధ్యాయులు నిరంజన్ లక్ష్మి, రాధిక,రమణమ్మ, రాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

పనులు పరిశీలన

ప్రజాశక్తి-కావలి.

ఈనెల 28న కావలి లో కలెక్టర్ పర్యటన నేపథ్యంలో ప్రారంభో త్సవం కానున్న పలు పనులను, కావలి పట్టణంలోని పలు సమస్యలను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం పరిశీలించారు. వెంగళరావు నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని తెలిపారు. కావలి కొత్త శివాలయం నుండి ఇందిరమ్మ కాలనీ, అక్కడ నుండి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి మీదుగా ముసునూరు కనెక్టివిటీని పరిశీలించారు. అనంతరం శిథిలావస్థలోని ఉర్దూ ఘర్, షాదీ ఖానా ను పరిశీలించారు. తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వంటేరు వరదారెడ్డి పార్క్‌ను పరిశీలించారు. పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు నడవడానికి వాకింగ్ ట్రాక్, కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేయవలసినదిగా అధికారులను ఆదేశించారు. అనంతరం మినీ స్టేడియం పరిశీలించారు. 30 అడుగుల వెడల్పులో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇండోర్ స్టేడియం నిర్మాణానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, డిఇ సాయి రాం, టీపీఓ వివేకానంద, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది

ప్రజాశక్తి-కోవూరు: ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడంలో గొప్ప సామాజిక సంతృప్తి ఉందని కోవూరు మండల టీడీపీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి తెలిపారు. కోవూరులోని వీరాంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు ఈ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించామన్నారు. తొలుత కేక్ కట్ చేసి వృద్ధులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువనాయకులు బెల్లంకొండ విజయ్‌కుమార్, శ్రీనివాసులు, సాయి, గోవిందు, టివి కుమార్, రాజా పాల్గొన్నారు.

ముమ్మరంగా లైఫ్ సర్టిఫికెట్లు

ప్రజాశక్తి-కావలి పెన్షనర్స్ అసోసియేషన్‌లో ముమ్మరంగా లైఫ్ సర్టిఫికెట్లు చేయబడుతూ ఉన్నాయని ఆధార్ నెంబరు, ఫోన్ తప్పక తీసుకురావాలి.ఫింగర్ ప్రింటు డివైస్ పని చేయకపోయినా ఫోన్ ద్వారా ఫేస్ ఆర్డీ యాప్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్లు నిరాటం కంగా చేస్తున్నాం. సకాలంలో లైఫ్ సర్టిఫికెట్లు చేయించుకోవాలి.ఆదివారం కూడా లైఫ్ సర్టిఫికెట్లు చేయబడుతాయి.పెన్షనర్లు అవగాహన కోసం ఈ ప్రకటన చేస్తున్నామని అసోసియేషన్ ప్రెసిడెంట్ -ఆకుల రమణయ్య తెలిపారు.

ముందస్తు గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-విడవలూరు: కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కోస్ట్ గార్డ్స్, మెరైన్ పోలీస్ ఆధ్వర్యంలో ఊటుకూరు పల్లెపాలెం దగ్గరలోని పాతపాల దిబ్బ, జీలుగుల దిబ్బలలో రాబోవు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ నగేష్ కుమారి, ఆధ్వర్యంలో ఎగుర వేశారు. కార్యక్రమంలో కోస్ట్ గార్డ్స్, మెరైన్ సిఐ ప్రసాద్, ఎంపీడీఓ, తహశీల్దార్, విడవలూరు ఎస్ఐ నరేష్, ఇఓపిఆర్‌డి, పంచాయతీ సెక్రటరీ, ఎఫ్‌డిఒ, ఫిషరీ అసిస్టెంట్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక రాజకీయ విధానం 'సిపిఎం' నినాదం

పలుచోట్ల జరిగిన ప్రచారజాతాలో నాయకులు

టిపి గూడూరులో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ప్రత్యేక రాజకీయ విధానం కోసం సిపిఎం కృషి చేస్తోందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టివివి ప్రసాద్ స్పష్టం చేశారు. ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో నెల్లూరులో జరిగే సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని గురువారం మండలంలో కళాకారుల ప్రచార జాత జరిగింది. సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రసాద్ మాట్లాడారు. పుచ్చలపల్లి సుందరయ్య, జక్కా వెంకయ్య హయాంలో 47 సంవత్సరాల క్రితం నెల్లూరులో పార్టీ రాష్ట్ర మహాసభలు జరిగాయన్నారు. మళ్లీ ఇప్పుడు ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో నెల్లూరులో జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభల్లో రాష్ట్రం నలుమూలల నుంచి వందలాది మంది ప్రతినిధులు పాల్గొని గత మూడేళ్ల కాలంలో పార్టీ చేసిన ఉద్యమాలు, పోరాటాలను సమీక్ష చేసుకొని రాబోవు కాలంలో చేయబోయే ఉద్యమాలు, పోరాటాలను దిశ నిర్దేశం చేస్తామన్నారు. కేంద్రంలో ఉండే బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కులు హరించి వేస్తూ ఫెడరల్ వ్యవస్థను పూర్తిగా దెబ్బతీస్తోందని విమర్శించారు. అధికారంలోని టీడీపీ, జనసేన పార్టీలు, ప్రతిపక్షంలో ఉన్న వైసిపి గానీ నోరువిప్పక పోవడం విచారకరం అన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక రాజకీయ విధానం కోసం సిపిఎం పనిచేస్తుందన్నారు. మారుబోయిన రాజా మాట్లాడుతూ మండలంలో పాపిరెడ్డి పాలెం భూముల్లో ఇల్లు లేని బడుగు బలహీన వర్గాల నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సిపిఎం ఆధ్వర్యంలో 400ల గుడిసెలు పేదలు ఏర్పాటు చేశామన్నారు. దానిని ప్రభుత్వ యంత్రాంగం జెసిబితో తొలగించడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు సిపిఎం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజలు సిపిఎం విధానాలను బలపరచి పార్టీకి హార్దిక, ఆర్థికంగా తోడ్పడాలని కోరారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు జరిగే ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ లో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. దీనికి ముందు సిపి ఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచార కళాకారుల జాతా టిపి గూడూరు, ఇసకపాలెం, పేడూరు, కృష్ణారెడ్డిపాలెం గ్రామాల మీదుగా నరుకూరు సెంటర్ చేరుకొంది. ఈ సందర్భంగా ఇసక పాలెం, పేడూరుశాఖ నరుకూరు శాఖలలో సిపిఎం జెండాను మండల కార్యదర్శి లక్ష్మయ్య మండల కమిటీ సభ్యులు బండి శౌరి, ఆవిష్కరించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు పి. వేణు, సిపిఎం వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పచ్చ మధు, రైతు సంఘం మండల అధ్యక్షులు వేగూరు శంకరయ్య, ఇనమాల కొండయ్య, మోచర్ల రాధయ్య, మారుబోయిన వెంకట శేషయ్య, ఉండ్రాళ్ల శీనయ్య, వేగూరు వెంకయ్య, కాల్తి రెడ్డి రమణమ్మ, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పరశురామయ్య, గోపి, మస్తాన్, అజ్మా, కందిపాటి రమణమ్మ, ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి కళాకారులు ఆలపించిన సిపిఎం ఉద్యమ, పోరాట గేయాలు అందరిలో ఉద్యమ స్ఫూర్తిని కలిగించాయి.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : నెల్లూరు వేదికగా ఫిబ్రవరి 1, 2, 3 తేదీలలో జరగనున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టివివి ప్రసాద్ కోరారు. గురువారం ఇందుకూరుపేట మండలంలో ప్రజానాట్య మండలి కళాకారుల ప్రచార జాతా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సిపిఎం కమిటీ సభ్యులు టివివి ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలపై భారాలు మోపే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఎప్పటికప్పుడు తామ గళం విప్పుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భవిష్యత్తులో మరెన్నో ప్రజా ఉద్యమాలు చేపడతామన్నారు. సిపిఎం జిల్లా సమగ్ర అభివృద్ధికి ఎన్నో పాదయాత్రలు నిర్వహించి మతసామరస్యత కోసం ప్రజలందరినీ ఐక్యం చేసిందన్నారు. దేశ సార్వభౌమత్వం, లౌకికవాదం, సమైక్య స్ఫూర్తి, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలకు సిపిఎం కట్టుబడి ఉంటుందన్నారు. జిల్లాలో ప్రధాన సమస్యలైనా సోమశిల హై లెవెల్ కెనాల్, పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ రాళ్లపాడు ప్రాజెక్టు, గండిపాలెం ప్రాజెక్టు, సర్వేపల్లి రిజర్వాయర్ ఆధునీకరణ పనుల వంటి సమస్యలపై సిపిఎం తన గళం విప్పుతుందన్నారు. ఆ పనులకు నిధులు వెంటనే కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ తిరిగి ప్రారంభించాలని, టిడ్కో గృహాలను లబ్ధిదారులకు వెంటనే అందజేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ట్రూ అప్ ఛార్జీల పేరుతో పెంచిన కరెంటు ఛార్జింగ్ రద్దు చేయాలన్నారు. స్మార్ట్ మీటర్లు ఆపుదల చేయాలన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య, డాక్టర్ రామచంద్ర రెడ్డి, జక్కా వెంకయ్య, డాక్టర్ జెట్టి శేషారెడ్డి లాంటి యోధులు, పొనక కనకమ్మ, రచయిత్రి మొల్ల, మహాకవి తిక్కన, వెన్నెల కంటి రాఘవయ్య, బెజవాడ గోపాల్‌రెడ్డి లాంటి ప్రముఖులు జన్మించిన సింహపురి గడ్డపై ఈ మహాసభలను జరుపుకోవడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు మారుబోయిన రాజా, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు వేణు, సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, సిపిఎం రైతు సంఘం నాయకులు తిక్కవరపు ప్రభాకర్ రెడ్డి, వెంకయ్య, సిఐటియు మండల అధ్యక్షుడు ఎస్.కె.చాన్‌బాషా, రవీంద్ర, నాయుడు, శివ, తదితరులు పాల్గొన్నారు.

ఇందుకూరుపేటలో...

పిచ్చికుక్క స్వైర విహారం

- పలువురికి గాయాలు

గాయపడ్డ బాలుడు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్, మిక్స్డ్ కాలనీలలో పిచ్చి కుక్క అటూఇటూ తిరుగుతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తూ స్వైర విహారం చేసింది. ఎదురుగా వచ్చిన వారిపై దాడి చేసింది. బస్టాండ్ సెంటర్‌లో ఆర్నేళ్ల బాలుడిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. తల్లిదండ్రులు వెంటనే ప్రభుత్వ ప్రాథమిక కేంద్రానికి తీసుకెళ్లి వ్యాక్సిన్ వేయించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్ మాట్లాడుతూ పిచ్చికుక్క దాడిలో గాయపడిన పది మందికి వ్యాక్సిన్ వేశామని, మరోకొంతమంది ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లారన్నారు. ఆరోగ్య కేంద్రంలో కుక్క కాటుకు సంబంధించి వ్యాక్సిన్‌లు అందుబాటులో ఉన్నాయని భయాందోళన చెందొద్దని ప్రజలను కోరారు.

పురుగు నివారణకు చర్యలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలం లోని కంప సముద్రంలో వ్యవసాయ అధికారి రామ్మోహన్ ఆధ్వర్యంలో జొన్నపంట క్లస్టర్ డెమో క్షేత్రాన్ని ఆత్మ పిడి జి.శివన్నారాయణ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి గురువారం సందర్శించారు. జొన్నపంటలో కత్తెర పురుగు నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ ఎకరాకు 100 గ్రా. 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే నోవాల్యురాన్ 5.25శాతం, ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.9శాతం ఎస్‌సి అనే మందును ఎకరాకు 350 మిల్లీలీటర్ల 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. భీమవరం గ్రామంలో రైతులకు ప్రస్తుతం సాగులో ఉన్న వరిపంటలో సమగ్ర సస్య రక్షణ పద్ధతులు, నివారణ చర్యలు, వారి సలహాలు నివృత్తి చేశారు. కార్యక్రమంలో గ్రామీణ వ్యవసాయ సహాయకులు బి.శ్రావణి, బి.ప్రవీణ్, రైతులున్నారు.

గాజుగ్లాసులు అందజేస్తున్న జనసేన కన్వీనర్ రవికుమార్

జనసేనకు గుర్తుకేటాయింపుపై హర్షం

ప్రజాశక్తి-దుత్తలూరు

ఎన్నికల కమిషన్ జనసేన పార్టీకి గాజుగ్లాసు గుర్తును కేటాయించడంపై మండల కన్వీనర్ దుంపలగడ్డ రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఆయన మండలంలోని టీ షాప్‌లకు గాజుగ్లాసులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన జనసేన పార్టీ గ్లాస్‌గుర్తును కేంద్ర ఎన్నికల సంఘం శాశ్వత చిహ్నంగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేసినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉదయగిరి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి కొట్టే వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపించినప్పటి నుండి ఎన్నో త్యాగాలు కష్టాలు ఓర్చుకొని దేశంలో అన్ని రాజకీయ పార్టీలకు సవాలుగా 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జనసేన అఖండ విజయం సాధించిందన్నారు. డిప్యూటీ సిఎంగా ప్రమాణ స్వీకారం చేసిన పవన్‌కళ్యాణ్‌కు అలాగే దుత్తలూరు మండలంలో జనసేన పార్టీకి సంబంధించి ప్రతి కార్యక్రమానికి ముందుండి నడిపిస్తున్న రవికుమార్‌కు పలువురు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో వరికుంటపాడు మండల కన్వీనర్ నాయబ్‌రసూల్, నాయకులు లిఖిత్, పవన్, మధుబాబు, నాగార్జున, జ్యోతి, ప్రసన్న కుమార్, మనోజ్ కుమార్, హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాట్లాడుతున్న దుర్గాప్రసాద్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని చికెన్, మటన్, చేపలు, హోటల్ యజమానులు ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్ తెలియజేశారు. ఆత్మకూరు పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం చికెన్, మటన్, చేపలు, హోటల్ యజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ హోటల్స్‌లో నూనె, ఇతర వంట వస్తువులు రోజువారీ సరి చూసుకోవాలని తెలిపారు. చికెన్, మటన్, చేపలు, బిర్యానీలు ఇతర వస్తువులు నిల్వ ఉన్న వాటిని పార్సిల్ కొనుగోలు దారులకు, హోటల్‌లో తినేవారికి అమ్మడం చేయరాదని తెలిపారు. పట్టణం పరిధిలో చికెన్, మటన్, చేపలు అమ్మే ప్రదేశాలు, హోటల్స్‌లను పరిశుభ్రంగా ఉంచుకొని నాణ్యమైన సరుకులు ప్రజలకు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సెక్రటరీ, మేస్త్రి, చికెన్, మటన్, చేపలు, హోటల్ యజమానులు పాల్గొన్నారు.

ప్రమాదాల మలుపు పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని మాసాయిపేట గంగిరెడ్డిపల్లి మధ్యలో ఉన్న ప్రమాదకరమైన మలుపులను టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి గురువారం పరిశీలించారు. సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాసాయిపేట గంగిరెడ్డిపల్లి మధ్యలో ఉన్న రోడ్డుపై తరచు ప్రమాదాలు జరుగుతూ అనేకమంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు క్షతగాత్రులయ్యారని ఆవేదనను వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం ఈ ప్రమాదకరమైన మలుపు వద్ద ఓ మోటార్ బైక్ అదుపు తప్పడంతో చిన్న వారి చింతలకు చెందిన ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన విధితమేనని ఇలాంటి ప్రమాదాలు జరగకుండా రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లను మన ఫౌండేషన్ ద్వారా తొలగిస్తామన్నారు. గ్రామస్తుల సూచనల మేరకు ఆర్అండ్‌బి రెవెన్యూ అధికారులతో మాట్లాడి రోడ్డు పక్కన ఉన్న భూ యజమానులతో కూడా మాట్లాడి ఉమ్మడి సర్వే నిర్వహించి రోడ్డును వెడల్పునకు త్వరలో చర్యలు చేపడతామన్నారు. అనంతరం ఆర్అండ్‌బి అధికారులతో ఆయన మాట్లాడుతూ రోడ్డును వెడల్పు చేయాలని స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు సైన్ బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని కోరారు. వెంటనే స్పందించిన అధికారులు మలుపును పరిశీలన చేసి చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మట్ల లక్ష్మయ్య, మహబూబ్ బాషా, కాంతారావు, వెంగళరావు, యువ నాయకులు గాజుల బాబు, అంకయ్య, వెంకటేష్, నాయకులున్నారు.

ప్రమాదాల మలుపులను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-దగదర్తి

మండల పరిధిలోని శ్రీరాంపురం పంచాయతీ సాయిబాబా మందిర ప్రాంగణంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు సర్పంచ్ వెలిచెర్ల నాగమణి తెలిపారు. ప్రతిఒక్కరూ వారి ఆరోగ్యంపై దృష్టి పెట్టాలనే ఉద్దేశంతో నెల్లూరు నారాయణ హాస్పిటల్ వారి సహకారంతో ప్రిన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సలహా శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో ఆరోగ్య సమస్యలు అధికంగా ఉన్నాయన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే వైద్యుల సలహా మేరకు ఆహారం మందులు తీసుకోవాలని తెలిపారు. వైద్య శిబిరంలో అధిక భాగం కంటి సమస్యలకు రావడంతో వారందరినీ నెల్లూరు నారాయణ హాస్పిటల్‌కు తీసుకుని వెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. కార్యక్రమంలో నెల్లూరు నారాయణ వైద్యశాల వైద్య సిబ్బంది గైనకాలజిస్ట్ డాక్టర్ లహరిరెడ్డి, ఫిజీషియన్ డాక్టర్ సుమ, పంచాయతీ కార్యదర్శి ఇండ్ల సునీత, విఆర్ఒ నాగరాజు, నీటి సంఘం అధ్యక్షుడు బట్టేపాటి తిరుమల, శ్రీనివాసుల రెడ్డి, ప్రిన్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇండ్ల కృష్ణయ్య, దంపూర్ మల్లికార్జున రెడ్డి, ఈదల రవి కృష్ణారెడ్డి, వైద్యశాల పిఆర్ఒ భాను, సిస్టర్స్ మల్లీశ్వరి, స్రవంతి పాల్గొన్నారు.

జిఒ117 రద్దుపై హర్షం

ప్రజాశక్తి-అనంతసాగరం

పాఠశాల విద్యను బలోపేతం చేయడానికి, ఐదు రకాల పాఠశాలలను ఏర్పాటు చేయడం, 117 జి.ఒ.ను రాష్ట్ర ప్రభుత్వం రానున్న ఆర్థిక సంవత్సరంలో రద్దు చేయడం శుభపరిణామమని యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్ రెడ్డి, షేక్ సాదిక్ అన్నారు. ఉర్దూ మీడియం పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా తయారయ్యాయని, గత ప్రభుత్వం 3,4,5 తరగతుల ఉర్దూ పాఠశాలల పిల్లలను ఇతర పాఠశాలల్లో విలీనం చేసినపుడు కొన్ని పాఠశాలల్లో కనీసం వారికి ఉర్దూను ఒక సెక్షన్‌గా బోధించక పోవడం శోచనీయమన్నారు. ఆ పాఠశాలల్లోని ఉర్దూ చదివే పిల్లలను బి.పి.ఎస్, ఎం.పి.ఎస్‌లో కలపరాదన్నారు. ప్రతి ఉర్దూ పాఠశాలను పిల్లల సంఖ్య ఆధారంగా వాటిని కూడా బి.పి.ఎస్, ఎం.పి.ఎస్ పాఠశాలలుగా చేయాలని, అధికారులు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

సామాజిక ఉద్యమాల కేంద్రం సింహపురి

- నాటి అక్షరాస్యతా.. సారా ఉద్యమాలే ఆదర్శం - నేటి హక్కుల కోసం కార్మికుల విజయగాథలు..

సింహపురి సామాజిక ఉద్యమాలకు కేంద్రం. ఒకప్పుడు దేశానికే ఆదర్శంగా నిలిచిన అక్షరాస్యతా, సారా ఉద్యమాలకు నెల్లూరు సిపిఎం నాయకులు, కార్యకర్తలు ప్రాణం పోశారు. ఆ ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచారు. ఈ రెండు ఉద్యమాలు విజయవంతం కావడంలో సిపిఎం, ప్రజా సంఘాలు నిర్వహించిన పాత్ర గొప్పది. మహిళలు నిర్వహించిన ఈ రెండు ఉద్యమాలను ముందుడి నడిపించారు. కేవలం సామాజక ఉద్యమాలే కాకుండా.. హక్కుల కోసం రాజీలేకుండా సాగుతోన్న మున్సిపల్, అంగన్‌వాడీలు, అశాలు, టీచర్లు, యువకులు, విద్యార్థులు, మహిళలు, కార్మికులు, కర్షకులు, కష్టజీవులు సమస్య ఏదైనా పోరాటం వెనుక నిలిచేది కమ్యూనిస్టులు. అందులోని సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు. సిపిఎం రాష్ట్ర సహాసభలు జరుగుతోన్న వేళ ఆ ఉద్యమాల గురించి చిన్న కథనం...

ప్రజాశక్తి-నెల్లూరు

అక్షరాస్యతా ఉద్యమం :

భారతదేశంలో వయోజన విద్య ప్రారంభించాలని 1990లో యునెస్కో (యు.ఎన్.ఇ.ఎస్.సి.ఒ) సూచనలు చేశారు. ఈ సూచనల మేరకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం ఈ కార్యక్రమాలు నిర్వహించాలని సూచన చేసింది. అప్పటి జిల్లా కలెక్టర్ కె.రాజు ఆధ్వర్యంలో 1991 ఫిబ్రవరిలో సాక్షరత సమితి ఏర్పాటు చేశారు. జనవిజ్ఞాన వేదిక, యువజన సంఘం, ఉపాధ్యాయ సంఘం, మహిళా సంఘం, ప్రజానాట్య మండలి సాక్ష్యరత ఉద్యమంలో పాల్గొన్నాయి. ప్రప్రధమంగా రూరల్ మండలంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అక్షరాస్యత ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రారంభించడంలో సిపిఎంకు చెందిన అప్పటి మండలాధ్యక్షుడు తుమ్మతాటి రమణయ్య కీలక భూమికను పోషించారు. జిల్లాలో అన్ని మండలాల్లో సాక్షరత సమితులను ఏర్పాటు చేసి ఉపాధ్యాయులు, చదువుకున్న నిరుద్యోగులను వాలంటీర్లుగా ఏర్పాటు చేసుకొని రాత్రి వేళల్లో వయోజన పాఠశాలలను నిర్వహించారు. ఈ పాఠశాలలకు ఎక్కువమంది మహిళలు హాజర య్యే వారు. ఈ క్రమంలో 1992 డిసెంబర్ 1వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జిల్లా అక్షరాస్యత విస్తరణ సారా నిషేధంపై ప్రజలను చైతన్య పరచేందుకు నాలుగు దళాలు పాదయాత్రలు చేశాయి. ఈ పాదయాత్రలో భాగంగా ఒకదళం డాక్టర్ విజయకుమార్ అధ్వర్యాన బుర్రా హజరత్ రెడ్డి, పుల్లయ్య, ఎరుకులయ్య, మహిళా సంఘం తరపున జక్కా శేషమ్మ, గండవరపు రమణయ్య, గండవరపు శేషమ్మ, కర్రా యానాదమ్మ (పెనుబల్లి)లతో కలసి మర్రిపాడు నుంచి బయల్దేరి అనంతసాగరం, ఆత్మకూరు, సంగం వచ్చి బుచ్చిరెడ్డిపాళెం, కోవూరు మీదుగా పాదయాత్ర చేస్తూ డిసెంబర్ 18వ తేదీన నెల్లూరుకు చేరింది. మరోదళం మహిళాసంఘం నాయకురాలు రెహనాబేగం ఆధ్వర్యంలో గోను చలపతి, కె.గోపాల క్రిష్ణయ్య (జాగృతి స్వచ్ఛంద (సంస్థలు) పాల్గొని కావలి నుంచి సముద్ర తీర ప్రాంతాలలో పాదయాత్రలు చేసింది. ఈ దళంలో పాల్గొన్న జాగృతి సంస్థ వారికి పట్టపు ప్రాంతాల్లో మంచి సంబంధాలు ఉండటం వల్ల వారు కూడా ఈ ఉద్యమానికి మద్దతుగా పాదయాత్రల్లో పాల్గొని జయప్రదం చేశారు. ఈ దళం ఎక్కువ సముద్ర తీర ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తున్నందున తుఫాను షెల్టర్లలోనే బస ఏర్పాటు చేశారు. ఈ దళం పాదయాత్ర కూడా డిసెంబర్ 17వ తేదిన నగరానికి చేరు కుంది. సూళ్లూరుపేట నుంచి మరోదళం డాక్టర్ రమాదేవి ఆధ్వర్యంలో ప్రకృతి, సీతామహాలక్ష్మి, ముత్యాలమ్మలతో కలసి దొరవారిసత్రం, నాయుడుపేట, గూడూరు, వెంకటాచలం మీదుగా పాదయాత్ర చేస్తూ డిసెంబర్ 17వ తేదీన నగరానికి చేరుకుంది. ఈ ఉద్యమం వల్ల మహిళల్లో వచ్చిన చైతన్యాన్ని గుర్తించిన ఆనాటి జిల్లా కలెక్టర్ సాంబశివరావు పొదుపు గ్రూపులును ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పెట్టాడు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిచ్చింది. రాష్ట్రంలోనే తొలిసారిగా జిల్లాలోని మహిళలతో పొదుపులక్ష్మి గ్రూపులను ఏర్పాటు చేశారు. ఉదయగిరి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లెక్చరర్‌గా ఉన్న విజయ భారతిని పొదుపులక్ష్మి గ్రూపుల ప్రాజెక్టు డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. ఆమె అక్షరాస్యత ఉద్యమం, సారాయి వ్యతిరేక ఉద్యమంలో కూడా పాల్గొన్నారు. ఇక్కడ విజయవంతం కావడంతో రాష్ట్రం మొత్తం మీద అన్నీ జిల్లాల్లో పొదుపులక్ష్మి గ్రూపులను ఏర్పాటు చేశారు.

మద్యం షాపును తొలగించాలని వెంకటేశ్వరపురంలో నిరసన తెలియజేస్తున్న మహిళలు (ఫైల్)

సారా వ్యతిరేకోద్యమం :

తాను ఎదుర్కొన్న గృహ హింసలు మరే మహిళకు రాకూడదన్న ఆశయంతో గ్రామంలో తనకు తోడుగా నిలిచిన పది మంది మహిళల సహకారంతో సారా వ్యతిరేక ఉద్యమం చేపట్టింది దూబగుంట రోశమ్మ. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలిగిరి మండలం దూబగుంట అనే ఒక మారుమూల గ్రామానికి చెందిన ఓ సామాన్య మధ్య తరగతి మహిళ వర్ధినేని రోశమ్మ. తన భర్త చనిపోయిన అనంతరం ఇద్దరు కుమారులను ఎంతో కష్టపడి పెద్ద చేస్తూ ప్రయోజకులు కావాలని ఎన్నో కలలు కన్నది రోశమ్మ. అయితే కుమారులు ఇద్దరు సారాకు బానిసలు కావడంతో ఆమె కన్న కలలన్నీ కనుమరుగైపోయాయి. సారాకు బానిసలైన కుటుంబ సభ్యుల నుంచి తనకు ఎదురైన చేదు అనుభవాల నేపథ్యంలో సారా వ్యతిరేక ఉద్యమాన్ని ప్రారంభించింది. ఆ ఉద్యమం రాష్ట్రా మొత్తాన్ని కదిలించి వేసింది. రోశమ్మ చేస్తున్న సారా వ్యతిరేక ఉద్యమానికి స్వాతంత్ర్య సమరయోధులు, వామపక్ష పార్టీలు, ప్రముఖ మహిళలు, ప్రజాసంఘాలు మద్దతుగా నిలిచారు. 1992 ఏప్రిల్ 12వ తేదిన ఉదయ గిరి ప్రాంతంలోని సీతారాంపురం మండల పరిధిలోని అయ్యవారిపల్లి హరిజనవాడలో మహిళలందరూ ఏకమై 'మా ఊరులో సారా వద్దు' అంటూ సారా అంగళ్ళను మూసేయించారు. ఈ ఘటనతో బసినేనిపల్లి, దేవిశెట్టి పల్లి, పోలంగారిపల్లె, మెమళ్లదిన్నె, గంగవరం గ్రామాల్లో మహిళలు ఉద్యమం చేపట్టి సారాయి అంగళ్లను మూసి వేయించారు. అదేక్రమంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మహిళలు జిల్లాలో 400లకు పైగా సారాయి అంగళ్ళను మూసి వేయించారు. సెప్టెంబరు 8వ తేదిన కస్తూర్బా కళాక్షేత్రంలో వయోజన విద్య వాలంటీర్లు వయోజన విద్యాపాఠశాలల్లో చదువుకుంటున్న మహిళలతో సారావిక్రయానికి వ్యతిరేకంగా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వావిలాల గోపాల క్రిష్ణయ్య పాల్గొని మహిళలకు సందేశం ఇచ్చి చైతన్యపరిచారు. ఈ సదస్సులోనే సారా వ్యతిరేక ఉద్యమానికి సంబంధించిన సమన్వయ కమిటీ ఆవిర్భవించింది. సెప్టెంబరు 11వ తేదీన విఆర్ కళాశాల క్రీడా మైదానంలో బహిరంగ సభ నిర్వహించగా జిల్లాలో పలు గ్రామాలకు చెందిన 50 వేల మందికి పైగా స్వచ్ఛందంగా హాజర య్యారు. ఈ మహాసభలకు హాజరయ్యే ప్రజల రవాణా సౌకర్యం కల్పించేందుకు లారీ వర్కర్స్ యూనియన్ నాయకులు తనవంతు సహకరించారు. ఇది సారా వ్యతిరేకోద్యమానికి ఎంతో ప్రేరణ, ఉత్సాహాన్ని కలిగించింది. రాష్ట్ర మొత్తం సారాయి అమ్మకాలకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమిస్తున్న తరుణంలో అప్పటి ప్రభుత్వం కొత్త అబ్కారీ సంవత్సరానికి సారాయి వేలం పాటలను జరపాలని నిర్ణయించింది. ఈ వేలం పాటలను అడ్డుకోవడమంటే ప్రభుత్వ విధానాన్ని అడ్డుకోవడమే. కాబట్టి ఈ పోరాటానికి సి.పి.ఎం, సి.పి.ఐ., టి.డి.పి. బి.జె.పి.లను కలుపుకొని అఖిలపక్ష కమిటీగా ఏర్పడి ఈ వేలం పాటలను అడ్డుకునేందుకు సిద్ధమైంది. ఈ అఖిలపక్ష కమిటీకి కన్వీనర్‌గా మాజీ మంత్రి, టిడిపి నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని ఎన్నుకున్నారు. సిపిఎం నాయకులు జక్కా వెంకయ్య, సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి కలసి ఆనం సంజీవరెడ్డి వద్దకు వెళ్లి ఉద్యమాన్ని బలపరచాలని కోరారు. ఆనం సంజీవరెడ్డి మాట్లాడుతూ తాను అధికార పార్టీకి చెందిన వాడిని కాబట్టి తాను పాల్గొలేనంటూ సున్నితంగా తిరస్కరించారు. అదే సమయంలో సారా వ్యతిరేక ఉద్యమం విజయవంతం కావాలని ఆశీర్వదించారు. ఈ అఖిలపక కమిటీలో గూడూరు నుండి హేతువాద సంఘం సభ్యులు సుహాసిని, సుబ్రమణ్యాం పాల్గొన్నారు. సారా ఉద్యమానికి సంబంధించి ప్రధానంగా యల్లాయపాళెం వాస్తవ్యుడు సోమవరపు వెంకయ్య పాటలు రాయగా దామరమడుగు వాస్తవ్యుడు గోవిందు వెంకయ్య ఒక పాట రాశాడు. ఈ పాటలకు కట్టా గోపాల్ రెడ్డి స్వరకల్పన చేశాడు. ఈ పాటలను క్యాసెట్లో రికార్డు చేసి ప్రజానాట్య మండలి పంపిణీ చేసింది. మహిళా సంఘం నాయకురాళ్ళు జక్కా శేషమ్మ, ఉషారాణి, చంద్ర కోటేశ్వరమ్మ, డాక్టర్ రమాదేవి, రెహనాబేగం, షాహీనాబేగం, నిర్మలమ్మ (ఆత్మకూరు), చంద్ర జయమ్ము సుభాషిణి, కోర్కె విజయమ్మ, ప్రకృతి, స్థానికంగా ఉండే మహిళా కార్యకర్తలు కూడా జిల్లా వ్యాప్తంగా ఒక వ్యాన్లో ఈ పాటలు పాడుతూ సుమారు నెల రోజులపాటు ప్రచారం చేశారు. దాంతో జిల్లాలోని మహిళల్లో సారా వ్యతిరేక స్పందన పెల్లుబికింది. 1993 సెప్టెంబర్ 13వ తేదీన ఎ.సి. సుబ్బారెడ్డి స్టేడియంలో వేలం పాటలను జరుగకుండా అడ్డుకొ నేందుకు అఖిలపక్షం ఆధ్వర్యం లో అక్కడకి చేరుకున్నారు. అఖిల పక్షాన్ని స్టేడియంలోని వెళ్ల నీవ్వకుండా అడ్డుకొనేందుకు పోలీ సులు బారికేడ్లు అడ్డంగా పెట్టారు. పోలీసు చర్యలను ప్రతిఘటించి, బారికేడ్లను నెట్టివేసి వేలం పాటలను అడ్డుకొనే క్రమంలో పోలీసులకు అక్షిలపక్ష నాయకులు, మహిళలకు మధ్య తీవ్ర వాగ్వివాదాలు చోటు చేసుకున్నాయి. పదిరోజుల పాటు రాత్రి పగలు అన్న తేడా లేకుండా ఎసి సుబ్బారెడ్డి స్టేడియం లోనే బైఠాయించి వేలాం పాటలను అడ్డుకు న్నారు. సారా వేలం పాటలకు వ్యతిరేకంగా ప్రజలు ఆందోళన చేస్తున్న సమా చారం తెలుసుకున్న టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు తిరుపతిలో సినిమా షూటింగ్‌లో ఉన్నా, దానిని రద్దు చేసుకొని మరీ నెల్లూరు నగరానికి చేరుకున్నారు. వి.ఆర్. కళాశాల క్రీడా మైదానంలో బహిరంగ సభ నిర్వహించి సారా వ్యతిరేక ఉద్యమం మంచి దంటూ సమర్థించారు. తాను అధికారంలోకి వస్తే మొదటి సంతకం సారా నిషేధంపై చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. మళ్లీ సారా వేలం పాటలను ప్రభుత్వం పెట్టాలని ప్రయత్నిం చినప్పుడు మనం మళ్ళీ అడ్డుకున్నాము. దాని ప్రభావంతో ఇతర జిల్లాల ప్రజలను ప్రభావితం చేయడంతో అక్కడ కూడా సారా వేలం పాటలను జరగకుండా అడ్డుకోసాగారు. విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వం జిల్లాలో సారాయి వేలం పాటలను తాత్కాలి కంగా వాయిదా వేస్తు నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో ఇతర జిల్లాల్లో కూడా సారా నిషేధ ఉద్యమం తీవ్రరూపం దాల్చడంతో హైదరాబాద్లో సారాయి వ్యతిరేక ప్రదర్శన, బహిరంగ సభకు పిలుపునిచ్చారు. ఈ ప్రదర్శనకు జిల్లా నుంచి మూడు వేల మందికి పైగా రైళ్ళలో వెళ్లి పాల్గొన్నారు. హైదరాబాద్లో సారా వ్యతిరేయ ఉద్యమ ప్రదర్శన భారీ ఎత్తున జరిగింది. ఈ సమయంలో జరిగిన ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారు. 1993 ఏప్రిల్ 15న జిల్లాలో సారా వేలం వాయిదా వేయగా, అప్పుడు ముఖ్యమంత్రిగా వ్యవహరి స్తున్న కోట్ల విజయభాస్కరెడ్డి 1993-94వ సంవత్సరానికి రాష్ట్ర వ్యాప్తంగా రద్దు చేస్తున్నట్లు అక్టోబర్ మాసంలో ప్రకటించారు.

కార్పొరేషన్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు (ఫైల్)

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు (ఫైల్)

వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు అంగన్‌వాడీలకు చేసిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు మేరకు కనీస వేతనంగా రూ.26వేలు అందజేయాలంటూ 42రోజుల పాటు నిరవదిక సమ్మె చేశారు. అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెను భగ్నం చేసేందుకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం వారిపై ఎస్మా చట్టాన్ని సైతం అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వం ఎన్ని రకాల బెదిరింపు చర్యలకు పాల్పడినా అంగన్‌వాడీలు ప్రభుత్వం తమకు చేసిన హామీలు అమలు చేసే వరకు సమ్మెను విరమించేది లేదంటూ పట్టిన పట్టును వీడలేదు. సమ్మె శిబిరం వద్ద నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్లకు తరలిస్తున్న సమయంలో ఆయా వాహనాలకు అంగన్‌వాడీలు అడ్డు నిలవడం, రహదారులపైన పడుకొని నిరసన తెలియ జేస్తూ తమ పోరాట పటిమను చాటుకున్నారు. ఈ సమయంలో కొంత మంది అంగన్‌వాడీలకు రక్తగాయాలైనా వెనుకడుగు వేయకుండా ప్రభుత్వ మొండివైఖరిని నిరసిస్తూ ఆందోళన కొనసాగించారు.

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మున్సిపల్ కార్మికులకు చేసిన వాగ్దానాలు, హామీలు అమలు చేయాలని సమ్మెబాట పట్టారు. ఎండనక, వాననక, పగలు, రాత్రి తేడా లేకుండా నిరంతరం మలమూత్రాలు, వ్యర్థాల మధ్య శ్రమించే తమకు కనీస వేతనంగా రూ.26వేలు అందజేయాలని, కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ వంటి సమస్యలకు పరిష్కారం చూపించకుండా గడిచిన మూడేళ్ల నుంచి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుం దంటూ కార్మికులు ఆగ్రహం వ్యక్తంచేశారు. గడిచిన కొన్ని సంవత్సరాల కాలం నుంచి కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ అలవెన్స్‌లకు సంబంధించిన బకాయిలు తక్షణమే చెల్లించాలంటూ 15 రోజులకు పైగా సమ్మెబాట పట్టారు.

టీచర్ భారతికి డాక్టరేట్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్న వేలూరు భారతికి యోగి వేమన విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేశారు. విశ్వవిద్యాలయం తెలుగు ప్రొఫెసర్‌గా ఉంటూ ఒక శతాబ్దపు రాయలసీమ కథానిక స్త్రీఅనే అంశంపై వీరు చేసిన పరిశోధనకు విశ్వావిద్యాలయం వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. ప్రస్తుతం ఆత్మకూరు బాలికోన్నత పాఠశాలలో తెలుగు టీచర్‌గా పనిచేస్తున్నారు. తమ పాఠశాల తెలుగు టీచర్‌కు డాక్టరేట్ లభించ డంపై పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తపరచారు. గురువారం పాఠశాలలో వీరిని సన్మానించారు. యుటిఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు గంగాధర్, శివ ప్రసాద్, తదితరులున్నారు.

తెలుగు టీచర్ భారతిని సన్మానిస్తున్న యుటిఎఫ్ నాయకులు

నీటిపైపునకు మరమ్మతులు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

గ్రామంలో సాయిబాబా గుడి దగ్గర ఉన్న ఒడిశావాగు బ్రిడ్జిపై ఉన్న నీటిపైపుకు అధికారులు మరమ్మతులు చేపట్టారు. ప్రజాశక్తి దినపత్రికలో వచ్చిన చందులూరుపాడు గ్రామానికి మంచినీటి కోసం వేసిన పైపులు లీకేజీ జరిగి, నీళ్ల నిలబడి బ్రిడ్జిపై పెద్ద మడుగ ఏర్పడిందన్న వార్తకు అధికారులు స్పందించారు. ఈ మేరకు ఉన్నతాధికారులు పైపు లీకేజీ పనులు ప్రారంభించడంపై సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

నీటిపైపునకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

ఎరువులను పరిశీలిస్తున్న అధికారులు

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-దగదర్తి

మండల పరిధిలోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలలో జిల్లా వ్యవసాయ అధికారి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ ముత్యాల శేషగిరి స్థానిక మండలం వ్యవసాయ అధికారి అబ్దుల్ రహీమ్‌తో కలసి గురువారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు ఎరువులు, పురుగు మందుల దుకాణాలను తనిఖీలు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎరువుల నిల్వలు, పురుగుమందుల స్టాక్ వివరాలు పరిశీలించారు. ఎవరైనా డీలర్లు అనుమతులు లేని పురుగు మందులు గానీ ఎరువులు అధిక ధరలకు విక్రయించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు పురుగు మందులు అధీకృత డీలర్ల వద్దనే కొనుగోలు చేసుకొని కచ్చితంగా తగు రసీదులు పొందాలని సూచించారు. భవిష్యత్తులో ఇటువంటి ఆకస్మిక తనిఖీలు మరిన్ని ఉంటాయని బాధ్యులపై చట్ట పరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయ సంచాలకులు దేవసేనమ్మ

వాసిలిలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మండలంలోని వాసిలి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఆత్మకూరు వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి.దేవసేనమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంధకం కలిగిన రసాయన ఎరువులైన 20-20-0-13 వంటి వాటిని వాడటం వల్ల నేల చౌడుపారడంతో పాటు వేరు కుళ్ళు, సల్ఫర్ ఇన్‌జ్యూర్ సమస్యలు పంటలో కనిపిస్తున్నాయని, వాటిని వాడటం ఆపివేయాలని ఆమె రైతులకు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.కిషోర్‌బాబు మాట్లాడుతూ రైతులు యూరియా పొలంలో చల్లడానికి బదులుగా నానో యూరియా 500 మిలీలీటర్ల ఎకరానికి పైరుపై పిచికారి చేసుకోవడం వల్ల అంతే స్థాయిలో నత్రజని ఎరువుని పొలానికి అందించవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో వీఎఎ పి.ఈశ్వరయ్య, పాల్గొన్నారు.

సచివాలయంలో తనిఖీలు

ప్రజాశక్తి-సంగం : సంగం సచివాలయాన్ని గురువారం ఆత్మకూరు డిఎల్‌పిఒ నారాయణ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులు పరిశీలించి, పారిశుధ్య పనుల తీరు గురించి సెక్రటరీ నరసయ్యను అడిగి తెలుసుకున్నారు. గ్రామాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఇఓపిఆర్‌డి వర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బోగోలులో డిఎల్‌పిఒ విచారణ

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు పంచాయతీ కార్యాలయంలో డిఎల్‌పిఒ రాధామాధవిలత గురువారం విచారణ నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ బోగోలు పంచాయతీ కార్యాలయంలో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫొటో ఉందంటూ కొందరు టిడిపి నాయకులు జనసేన నాయకులమని పేరు, ఫోన్ నెంబరు లేకుండా సిఎం నారా చంద్రబాబునాయుడు క్యాంపు కార్యాలయానికి ఫిర్యాదు చేయడంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బోగోలు పంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించి సిబ్బందితో విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఇక్కడ మాజీ సిఎం ఫొటోలు లేవని

విచారణ చేపడుతున్న డిఎల్‌పిఒ రాధామాధవిలత

పంచాయతీ కార్యాలయంలో సిఎం, డిప్యూటీ సిఎం, ఎంఎల్‌ఎల ఫొటోలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. బోగోలు పంచాయతీకి విచారణకు వచ్చిన డిఎల్‌పిఒ రాధా మాధవిలతను టిడిపి మండల అధ్యక్షుడు మాలెపాటి నాగేశ్వర, మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కలిశారు. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు టిడిపి నాయకులు జనసేన నాయకుల పేరుపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. గతంలో కూడా మండలంలోని ఓ స్కూలు పైన ఇదేవిధంగా అసత్య ప్రచారాలు, ఫిర్యాదులు చేశారని, దానిపైన బిట్రగుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. కూటమి నాయకులు ఎవరూ ఇటువంటి ఫిర్యాదులు చేయలేదని కొంతమంది గుర్తు తెలియని రాజకీయ నిరుద్యోగులు ప్రజలను అధికారులను భయభ్రాంతులకు గురి చేసేందుకు ఇటువంటి కుయుక్తులు పన్నుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, సిబ్బంది టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెండు పొగాకు బ్యారెన్‌లు దగ్ధం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చిలకపాడు గ్రామానికి చెందిన బొర్రా రామలక్ష్మమ్మ, రత్నాకర్ రెడ్డిలకు చెందిన పొగాకు బ్యారెన్‌లు గురువారం అగ్నికి ఆహుతి అయ్యాయి. బ్యారెన్లో పొగాకు అల్లిన కర్రను క్యూరింగ్ కోసం ఉంచారు. క్యూరింగ్ సమయంలో ప్రమాదవశాత్తు ఆకులు రాలి గొట్టాలపై పడడంతో మంటలు వ్యాపించి బ్యారెన్లలో ఉన్న పొగాకు మొత్తం అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో రెండు బ్యారెన్‌లలో సుమారు రూ.10లక్షలు ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు వాపోయారు. వెంటనే మర్రిపాడు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించగా వారు వచ్చే లోపు పొగాకు బూడిద పాలైందని రైతులు వాపోయారు.

సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిపి గవదకట్ల వెంకట లక్ష్మమ్మ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు నెలలకు ఒకసారి జరిగే ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు,

అధికారులు గైర హాజరుపై వైస్ ఎంపిపి దేవనబోయిన మధు, జెడ్‌పిటిసి నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులతో పాలకులతో జరిగే సమావేశానికి పాలకులు, అధికారులు గైర హాజరయితే సమావేశం ఎందుకు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులు, ప్రజా ప్రతినిధులకు నోటీసులు ఇచ్చి వచ్చే సమావేశానికైనా పూర్తిస్థాయిలో పాలకులు, అధికారులు హాజరయ్యేలా చూడాలని ఎంపిడివో వేణుగోపాలరావుకు సూచించారు. 20యేళ్ళ నిండిన అసైన్మెంట్ భూపట్టాలకు ఇంకా ఫ్రీ హోల్డ్ కానీ లబ్ధిదారులు చాలామంది ఉన్నారని వారిని పరిశీలించి వారందరికీ ఫ్రీ హోల్డ్ వచ్చేలా చూడాలని తహశీల్దార్ హేమంత్ కుమార్‌ను వారు కోరారు. అనంతరం శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి చర్చించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు స్థలంలో పరిశీలన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని శ్రీకొలను గ్రామంలో అసుర్‌ఖానా పీర్ల సావిడికి సర్వే నెంబర్ 426లో ఉన్న 8.10 ఎకరాల స్థలాన్ని జిల్లా వక్ఫ్‌బోర్డ్ ఇన్‌స్పెక్టర్ ఖుదావన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ స్థలాన్ని రెవెన్యూ అధికారులు తమ స్థలంగా చూపించారని, ఓవ్యక్తి చదును చేస్తుండగా, పీర్ల సావిడి భాగస్తులు తమకు సమాచారం ఇవ్వడంతో, గ్రామానికి వచ్చామని, చదును చేస్తున్న వ్యక్తిని మందలించామని, ఇది వక్ఫ్‌బోర్డ్ స్థలం అని తెలిపారు. ఎవరు కబ్జా చేసినా కఠినమైన చర్యలు తీసుకుంటామని, వక్ఫ్ యాక్ట్ ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకుని ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని

వక్ఫ్‌బోర్డ్ స్థలంలో పరిశీలిస్తున్న దృశ్యం

తెలియజేశారు. చదును చేస్తున్న వ్యక్తి మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు తన స్థలంగా తనకు చూపించడంతో చదును చేశానన్నారు. కార్యక్రమంలో పీర్ల సావిడి భాగస్తులైన ఎమ్‌డి షకీల్, సయ్యద్ రఫీ, వలిజాన్, తదితరులు ఉన్నారు.

పలుచోట్ల మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

ఉదయగిరిలో కేకును కట్ చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని టిడిపి మండల అధ్యక్షులు బయన్న యాదవ్ ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 43వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్‌పి మాజీ చైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ పాల్గొని కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం డైరెక్టర్ మాజీ జెడ్‌పిటిసి కలివెల జ్యోతి, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ రియాజ్, బొజ్జ నరసింహులు, నల్లిపోగు నరసింహులు, స్కూల్ చైర్మన్ నరసింహులు, ఎం.వెంకటేశ్వర్లు, యువ నాయకులు సంధాని, శివకృష్ణ, సాయి, జల్సాయాదవ్, హరీష్, రామ్మోహన్, పులి సంధాని పాల్గొన్నారు.

మర్రిపాడు మండలంలోని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటి శాఖమంత్రి నారా లోకేష్ 42వ జన్మదిన సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో టిడిపి యువ నాయకులు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేకు కటింగ్ చేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో మాటుపూరు చంద్రబాబు నాయుడు, శాఖాపురం సురేష్, విజయ్ భాస్కర్ రెడ్డి, గుమ్మ రవీంద్ర రెడ్డి, ఎస్‌డి గౌస్‌బాషా, కన్న మరకల చిన వెంకటేష్, శ్రీనివాసులు, అంజి, ఏడుకొండలు, నిరంజన్ పాల్గొన్నారు.

ఎఎస్‌పేట మండల పరిధిలోని ఖాజా నాయబ్ రసూల్ అమ్మాజాన్ దర్గా సమీపంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మొదటగా టిడిపి శ్రేణులు నాయబ్ రసూల్, దొరసానమ్మ దర్గాను సందర్శించి, టెంకాయలు కొట్టి, ప్రార్థనలు చేశారు. నాయకులు డాక్టర్ ఖాజామియా, అస్లాం, షకీల్ అహ్మద్, మెబిన్, చిరమన మాజీ సర్పంచ్ శ్రీహరి నాయుడు, మాజీ ఎంపిటిసి ఖాదర్ భాషా, నాయకులున్నారు.

ఆత్మకూరు అర్బన్ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలను గురువారం నాయకులు ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానుల నడుమ భారీ కేకును కట్ చేసి నారా లోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్ షేక్ సర్దార్, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, తుమ్మల చంద్రారెడ్డి, జజాకర్, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, గుండాల బుజ్జిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వరికుంటపాడు : ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటి, విద్యాశాఖ మంత్రి యువనేత నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు మండల అధ్యక్షులు చండ్ర మధుసూదన్ రావు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు పలువురు నాయకులు జన్మదిన కేకుకట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జెడ్‌పిటిసి రావెళ్ల నాగేంద్ర, నాయకులు ముజే లక్ష్మీనారాయణ, శ్రీకాంత్ యాదవ్, చండ్ర వెంకయ్య, మధు, పోక మహేష్, పోద మాధవ్, లాబాన్, కొండలరావుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 42వ జన్మదినం సందర్భంగా బోగోలు మండల టిడిపి కార్యాలయంలో మండల అధ్యక్షుడు మాలెపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకొని కేకును కట్ చేసి నాయకులకు తినిపించారు. మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు, లేళ్లపల్లి సుధీర్, రామ్మోహన్ రెడ్డి, కోడూరు వెంకటేశ్వర రెడ్డి, ఎర్రం వెంకటేశ్వర్ రెడ్డి, పుట్ట సుబ్బారావు, గోపిపాతల సంజయ్, పైడి హర్ష, నాటకరాని రంగయ్య, కాంట్రా రఘురామ నాయుడు, లక్కాకుల మాధవరావు, ధన్యాసి శ్రీధర్, రఫీ, నాగరాజు, అశోక్‌నాయుడు, కార్యకర్తలున్నారు.

వింజమూరు : ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నేతలుచ మండల కన్వీనర్లుచ ప్రధాన కార్యదర్శులు, పట్టణ అధ్యక్షులు, ముఖ్య నాయకులు కూటమి నేతలు తదితరులున్నారు.

అనంతసాగరం : మండల కేంద్రంలో తెలుగు యువత, ఉత్తర కలవ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ మెటుకూరు కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వ కార్యదర్శి కమ్మ ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలో గురువారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. 23 కేజీల కేకును టిడిపి మండల అధ్యక్షురాలు మునగపాటి సునీతతో కలిసి కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గౌరవరం సర్పంచ్ శాఖమూరి సుబ్బారావు, మాజీ సర్పంచ్ శంకర్, నగరం శాఖమూరి వెంకటేశ్వర్లు, మెట్టుకూరు మనోజ్ రెడ్డి, మెట్టుకూరు సుబ్బారెడ్డి, పెంచల ప్రసాద్ నాయుడు, రాపూరు సుబ్బారెడ్డి, కరివేటి తిరుపతయ్య, తిరుపతమ్మ, నాయకులు పాల్గొన్నారు.

పిల్లల పట్ల ఆదరణ చూపాలి:జడ్జి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల పట్ల సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆదరణ చూపాలని సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి అన్నారు. పట్టణం లోని ప్రగతి చారిటబుల్ ట్రస్ట్‌ను గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అయిన డాక్టర్ సి యామిని గారి ఆధ్వర్యంలో ఈ ట్రస్టును సందర్శించటం జరిగిందన్నారు. ట్రస్ట్‌లో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ట్రస్టు ఆధ్వర్యంలో నడుస్తున్న వసతి గహంలో ఉన్నటువంటి పిల్లలకు అందుతున్న

వసతులపైన, వైద్య సదుపాయాలు పైన, భోజన వసతులు పైన, మౌలిక వసతులపైన ఆరా తీయడం జరిగిందన్నారు. ఇక్కడ ఉన్నటువంటి పిల్లలు ఏదైనా సమస్యలు ఎదుర్కొంటుంటే తమ దృష్టికి తీసుకుని వచ్చి సమస్యలను పరిష్కరించుకోవచ్చు అని తెలిపామన్నారు. అనంతరం పిల్లలకు బిస్కెట్లను అందజేశారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటరీ సురేంద్ర, ట్రస్ట్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు

నిరుద్యోగ యువతీ, యువకులు జాబ్‌మేళా కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీప్రసూన అన్నారు. మండలంలోని పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్లోని వైకెఆర్అండ్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీస్, సిడాప్

సంయుక్తంగా జాబ్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చిన ఇటువంటి మంచి అవకాశాన్ని నిరుద్యోగ యువత ఉపయోగించుకుని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ జాబ్‌మేళాకు 41 మంది సభ్యులు హాజరయ్యారు. అందులో 19 మందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ డిఎన్‌జిఒ అబ్దుల్ ఖయ్యూంలు ఉన్నారు.

'ఉల్లాస్'పై శిక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లాలో నిరక్షరాస్యులకు కనీస అక్షర జ్ఞానం నేర్పించి అక్షరాస్యులుగా మార్చడమే ఉల్లాస్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని డిఆర్‌డిఎ ప్రాజెక్టు డ్కెరెక్టర్ నాగరాజకుమారి అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని డిఆర్‌డిఎ సమావేశ మందిరంలో ఉల్లాస్ కార్యక్రమం అమలుపై ఎండిపివోలు, డిఆర్‌డిఎ ఎపి ఎంలకు వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఆర్‌డిఎ పిడి నాగరాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని పొదుపుసంఘాల్లో నిరక్షరాస్యులను గుర్తించి వారికి అభ్యసనా సామర్థ్యాలు మెరుగుపరిచి కనీస అక్షర జ్ఞానం బోధించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు ఉల్లాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో అక్షర కేంద్రాలకు అభ్యాసకులందరూ క్రమం తప్పకుండా విచ్చేసి అక్షరాలు నేర్చుకునేలా చూడాలని డిఆర్‌డిఎ సిబ్బందిని కోరారు. ఎంపిడివోలు ఈ కేంద్రాలను సందర్శించి కార్యక్రమ పురోగతిని పరిశీలించి, అక్షరాస్యత పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా అక్షరాస్యత శాతం పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని, అందరూ సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. వయోజనవిద్య డిప్యూటీ డ్కెరెక్టర్ ఎస్ మహ్మద్ ఆజాద్, శిక్షకులు శ్కెలజ, మస్తాన్‌రెడ్డి, నారాయ ణరావు, రాజా, ఎంపిడివోలు, ఎంపిఎంలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు నిబంధనలు పాటించాలి

ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కందుకూరు

36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా గురువారం వాక్ థాన్ కార్యక్రమం కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టివిఎన్ లక్ష్మీ ఆద్వర్యంలో నిర్వహిచారు. ఈ కార్యక్రమాన్ని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ జెండా ఊపి వాక్ దాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సబ్ కలెక్టర్ ఆఫీస్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ ,గవర్నమెంట్ హాస్పిటల్ వరకు నిర్వహించారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద విద్యార్థులు మానవహారంగా ఏర్పడి జాతీయ రహదారి భద్రత ప్రతిజ్ఞ చేశారు.

సబ్ కలెక్టర్ శ్రీపూజ మాట్లాడుతూ రహదారి భద్రతా నియమాలు ,నిబంధనలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ పాటించి ప్రమాదాలు అరికట్టాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు.కారు నడిపేవారు తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దన్నారు.. ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టివిఎన్ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలను పాటించాలని ప్రమాదరహిత సమాజాన్ని నిర్మించాలని కోరారు. ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా వ్యవహరించి ఎవరూ కూడా ప్రమాదాల బారిన పడకూడదని ఆమె సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులను కూడా బాధ్యులుగా వ్యవహరిస్తూ వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటారని సూచించారు. కందుకూరు మోటార్ వాహనముల తనిఖీ అధికారి సిహెచ్ రాంబాబు , కావలి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.లక్ష్మీబాయి ,రవాణా శాఖ సిబ్బంది , వివేక డిగ్రీ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పలుచోట్ల నారా లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి.:యువగళం తో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ప్రజల్లో విశ్వాసాన్ని, ధైర్యాన్ని నింపారని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. గురువారం నారా లోకేష్ జన్మదినం సందర్భంగా కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా, పండుగలా నిర్వహించారు. భారీ కేకును కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు శాసనసభ్యులు తినిపించారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పోతుగంటి అలేఖ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని విడవలూరు నందు తెలుగుదేశం జాతీయ నాయకుడు నారా లోకేష్ జన్మదిన పుష్కరించుకొని మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చెముకుల శ్రీనివాసులు యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి 100 పుట్టిన రోజులు జరుపుకోవాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు స్థానిక పెద్దూరు ప్రాథమిక పాఠశాలలో సామాజిక కార్యకర్త, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దొడ్ల కోదండ రామిరెడ్డి గురువారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల విద్యార్థులతో కలసి కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. అనంతరం నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థుల ందరికీ పెన్నులు, పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ఉపాధ్యాయులు, టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి, కలిగిరి

ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు, కేక్ కట్ చేశారు. కార్యక్రమం లో పాల్గొన్న కలిగిరి మండలం తెలుగు దేశం , బిజెపి, జనసేన పార్టీ నాయకులు. ఈ కార్యక్రమం కలిగిరి మండల కన్వీనర్ బిజ్జం వెంకటకష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో వూస మాల్యాద్రి, జిర్రా పెద్ద అంకి రెడ్డి , చీమల తాతయ్య, క్లస్టర్ ఇంచార్జ్ కల్లూరు చంద్రమౌళి,కాకు మహేష్, నందనవనం.ప్రభాకర్ సార్, కోపోలు కొండలరావు,ఎల్ఐసి ప్రసాదు, నిశంకర సురేష్, రోడ్డ బాబు, హటేల్ భాష, మలిశెట్టి సుబ్బయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

పాదయాత్రతో పార్టీకి మరింత బలం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ చేసిన పాదయాత్రతో పార్టీకి మరింత బలం చేకూరిందని టౌన్, రూరల్ అధ్యక్షులు అన్నారు.బుచ్చిరెడ్డిపాలెం పట్టణం లోటస్ గ్రాండ్ ఫంక్షన్ హాల్లో నారా లోకేష్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేకును కట్ చేసి గురువారం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు రాష్ట్రం నలుమూలల పాదయాత్ర నిర్వహించి ఎండను, వానను లెక్కచేయకుండా ప్రజలకు చేరువై పార్టీ బలోపేతనానికి అగ్రస్థానంలో ఆయన నిలిచారని వారు తెలిపారు.

శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను ఆయా గ్రామాల్లోని పాడి రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య తెలిపారు. కోవూరు మండలం, గంగవరం గ్రామంలో గురువారం నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరంలో డాక్టర్ ప్రీతి పాల్గొని పశువులకు నట్టల నివారణ మందును డీవార్మింగ్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి మాట్లాడుతూ ఇటువంటి శిబిరాలను పాడి రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సుమిత్రమ్మ, పాడి రైతులు పాల్గొన్నారు.

రెయిన్ గేజ్ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు: లోని తాలూకా కార్యాలయం ప్రాంగణంలోని రెయిన్ గేజ్ ప్రాంతాన్ని గురువారం డిప్యూటీ స్టాటికల్ ఆఫీసర్ జి.ఇందిరమ్మ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రెయిన్ గేజ్ ప్రాంతాన్ని పరిశీలించి ఈ ప్రాంతాన్ని ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడా కూడా ఈ ప్రాంతంలో చెట్లు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కోవూరు ఎఎస్‌వి చంద్రశేఖర్ సూచించారు. అనంతరం కార్యాలయంలో పలు రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

ప్రజాశక్తి-కావలి: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు కావలి టిడిపి కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎనలేని చైతన్యం తీసుకువచ్చిన నేత నేతాజీ అని తెలిపారు. నిబద్ధత కలిగిన నిస్వార్థ, స్ఫూర్తిదాయక మైన నాయకుడు నేతాజీ అని తెలిపారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ ని ఆదర్శంగా తీసుకో వాలని, మనం నమ్మిన దానికోసం అందరికి ఉపయోగాపడే దానికోసం మనస్ఫూర్తిగా మన శాయశక్తుల ప్రయత్నించాలని, వెనకడుకు వేయరాదని తెలిపారు.

ట్రంక్ రోడ్డుకు మాగుంట పార్వతమ్మ పేరు

ప్రజాశక్తి-కావలి: నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు కీర్తిశేషులు నేత మాగుంట పార్వతమ్మ కావలి నియోజకవర్గానికి అందించిన సేవలకు ఎప్పటికీ నియోజకవర్గ ప్రజలు గుర్తుంచుకునేలా కావలి ట్రంక్ రోడ్ పేరును" మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్డు"గా పేరు మార్చాలని కావలిశాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి చేసిన అభ్యర్థనను ఆంధ్రప్రదేశ్,ప్రభుత్వం ఆమోదించి గవర్నమెంట్ ఆర్డర్ ను గురువారం రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శాసనసభ్యులు క్రిష్ణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

ఆర్థిక అభివృద్ధిపై సర్వే

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని ప్రతిఒక్కరి జీవన విధానం ఎలా ఉందనే విధానంపై సర్వే చేయడం జరిగుతుందని ఎంపిడిఒ చిలకల శ్రీహరి రెడ్డి తెలిపారు. అందులో బాగంగానే గురువారం పడుగుపాడు గ్రామంలో ఆయన సర్వేని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు ప్రతి గ్రామంలో ఎన్ని కుటుంబాలు వున్నాయి వాటిలో ఎవరు ఏయే వృత్తులలో ఉన్నారన్న –సమాచారంతో సర్చ్ ఉంటుందన్నారు . విద్యుత్ శాఖలో కమర్షియల్ కనెక్షన్ తీసుకొన్న విశ్వంతోపాటు మరే క్రమం నిర్వహిస్తున్నారో తెలుస్తుందన్నారు. దీనివలన రాబోయే రొజుల్లో ప్రభుత్వం నుంచి ఎలాంటి వారికీ ఉపాది ఆవసరమో తెలుస్తుం దన్నారు. దీని ఆధారంగా ఒక అంచనా చేయడం జరుగుతుందని తెలిపారు.

ఆదర్శప్రాయుడు 'స్వయంపాకుల మురళీకృష్ణ'

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లా కార్మికోద్యమంలో నిజాయితీ, నిరాడంబరతకు నిలువటద్దంలా నిలిచిన స్వయంపాకుల మురళీకృష్ణ కార్యకర్తలకు ఆదర్శప్రాయులయ్యారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. గురువారం సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు స్వయంపాకుల మురళీకష్ణ 8వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సీనియర్ నాయకులు పి. చంద్రారెడ్డి మాట్లాడుతూ మురళీకష్ణ కమ్యూనిస్టు ఉద్యమంలో తుది శ్వాస విడిచే వరకూ నిజాయితీ, నిరాడంబరతకు అంకితమై పని చేశారన్నారు. బీడీ,సిగార్, పేపర్ మిల్లు, హమాలీలు హక్కులు కోసం జరిగిన పోరాటంలో మురళీ కష్ణ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. నాటి తరం నాయకులను స్ఫూర్తిగా తీసుకొని ఆంధ్రప్రదేశ్ సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలలో అనేక ప్రజా ఉద్యమాలకు రూపకల్పన సింహపురి నుండి చేయబోతున్నామని తెలిపారు. వర్ధంతి సభకు సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. సిపిఎం నెల్లూరు జిల్లా సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, నగర కార్యదర్శివర్గ సభ్యులు జి. నాగేశ్వరావు మాట్లాడారు. ఈ కార్యక్రమలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి రమాదేవి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం పుల్లయ్య, కే అజయ్ కుమార్,నెల్లూరు నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి.సూర్యనారాయణ, కాయంబు శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు ఎం గురునాథం,నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ ఉన్నారు.

మురళీకృష్ణ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

'ఆక్స్‌ఫర్డ్'లో వార్షిక క్రీడా వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్డులోని ఆక్ఫర్డ్ స్కూల్ స్పోర్ట్స్ క్యాంపస్‌లో గురువారం 11వ వార్షిక క్రీడా వేడుకలు జరిగాయి.విద్యా సంస్థల అధినేత ఉన్నం భాస్కర్ రావు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ముందుగా స్కూలు యాజమాన్యం విద్యార్థులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంఎల్ఎ 11వ వార్షిక క్రీడా వేడుకలను ప్రారంభించారు. మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు మానసిక ఉల్లాసం క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు. బిఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థలు మరింత ఎదగాలని, పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందిని అభినందించారు. విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు డైరెక్టర్లు జి బాల భాస్కర్ బి.నరేంద్ర బాబు ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి

మహిళలకు సమాన హక్కులు ఉండాలి

అప్పుడే దేశాభివృద్ధికి శ్రీకారం - ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి

మాట్లాడుతున్న డి రమాదేవి

ప్రజాశక్తి-నెల్లూరు

మహిళలకు పురుషుల తోపాటు సమాన హక్కులు ఉండాలని, అప్పుడే దేశం అన్ని రంగాల్లోనూ ముందుకెళ్తుందని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి అన్నారు. సుధీర్ఘ కాలం తర్వాత నెల్లూరు నగరంలో సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలు నిర్వహిస్తున్న నేపథ్యంలో గురువారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలోని మినీ హాల్లో 'మహిళా పురోగతి–సవాళ్ల' అనే అంశంపై సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో భారత రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని పెట్టాలన్న ఒక ప్రయత్నం, పితృస్వామ్యాన్ని రక్షించేటటువంటి సనాతన ధర్మాన్ని రక్షించడం అన్న పేరుతో మహిళలపై అసమానతలను ప్రోత్సహించేటటువంటి ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పాడ్డాయన్నారు. మహిళలు ప్రగతి సాధిస్తేనే ఏ సమాజమైనా అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు బయటకు రావడానికే అడ్డంపడ్డ మనుస్మృతి, మహిళలు చదువుకునేందుకు అడ్డంపడ్డ మనుస్మృతిని తిరిగి మళ్లీ దేశంలో తిష్టవేసే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సంప్రదాయల పేరుతో మహిళలను వెనక్కు నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికే స్త్రీ, పురుషుల మధ్య ఉన్న బేధాల మూలంగా, అసమానతల మూలంగా ఆడపిల్లలపై పెద్దఎత్తున అత్యాచారాలు, వేధింపులు, కుటుంబ హింసలు పెరుగుతున్నాయన్నారు. ప్రతేడాది క్రైం రేటు పెరిగిపోతుందన్నారు. ఈ క్రైం రేట్‌ను తగ్గించాలన్నా, వేధింపులు, అత్యాచారాలు, కుటుంబ హింసలు అరికట్టాల్సి ఉందన్నారు. సోషలిస్టు సాధనతోనే చైనా దేశంలో ఆర్థికంగా ముందుకు అడుగులు పడ్డాయన్నారు. బుర్జువా రాజకీయ పార్టీలు ఎన్నికల సందర్భంలో చేసిన హామీలు అమలు చేయకపోవడం కారణంగా, మద్యం విక్రయాల ద్వారా మహిళలు వేధింపులకు గురవుతున్నారన్నారు. నిత్యావసర సరుకులు సక్రమంగా సరఫరా కావడం లేదని, మైక్రో ఫైనాన్స్ అధిక వడ్డీలతో మహిళలను వేధింపులకు గురిచేస్తున్నాయన్నారు. వీటన్నింటి నుంచి విముక్తి కోసం సిపిఎంను బలపరుచుకోవాల్సిన అవసరముందన్నారు. ఈ నేపథ్యంలో నగరంలో జరగనున్న సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలకు అధిక సంఖ్యలో మహిళలు కదలి రావాలని ఆమె పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ .మస్తాన్‌బీ, అధ్యక్షులు టి.శివకుమారి, శ్రామిక మహిళా కన్వీనర్ డి.అన్నపూర్ణమ్మ, డికె కళాశాల విశ్రాంత లెక్చరర్ డి.భారతి, ఐద్వా నగర అధ్యక్ష, కార్యదర్శు కె.పద్మ, ఎన్‌వి సుబ్బమ్మ, ఐద్వా రూరల్ నాయకులు ఎస్.వరలక్ష్మి, షేక్ షంషాద్ పాల్గొన్నారు.

సదస్సుకు హాజరైన మహిళలు

మౌలిక వసతులు కల్పనకు చర్యలు

మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

విద్యార్థినులతో మాట్లాడుతున్న మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

ప్రజాశక్తి - లింగసముద్రం :గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి మౌలిక వసతులు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి చెప్పారు. గురువారం లింగ సముద్రం మండలంలోని పెద్దపవని గురుకుల పాఠశాలను ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలకు వెళ్లిన మంత్రికి పాఠశాల బందం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న సమస్యల గురించి ప్రిన్సిపల్ మంత్రి దష్టికి తీసుకెళ్లారు. పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రణాళికలను సిద్ధం చేసి వచ్చే ఆర్థిక సంవత్సరంలో నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం గురుకుల పాఠశాల అభివద్ధికి కట్టుబడి ఉందని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు విద్యార్థులతో మాట్లాడారు.రానున్న పరీక్షల్లో మెరుగైన ఫలితాలను సాధించే దిశగా చదువులు కొనసాగించాలని తెలిపారు. 1984లో నిర్మించిన భవనాలు కావడంతో కొంత ఇబ్బందిగా ఉందని త్వరలోనే ఆ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కందుకూరు నియోజకవర్గంని ప్రకాశం జిల్లాలో కలిపే విషయమై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందని అడిగిన ఓ ప్రశ్నకు ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీ ప్రకారం ప్రకాశం జిల్లాలో కందుకూరు నియోజకవర్గాన్ని త్వరలోనే కలిపే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. తహశీల్దార్ సీతామహాలక్ష్మి, మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు, మండల పరిషత్ అభివద్ధి అధికారి కట్టా శ్రీనివాసులు, టిడిపి నాయకులు గొర్రెపాటి సాంబయ్య, సోంపల్లి మనోహర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సిపిఎం ప్రచారం

ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

ఫిబ్రవరి 1 2 3 తేదీల్లో నగరంలో జరుగుతున్న 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బుజబుజ నెల్లూరు 25వ డివిజన్లో ఆ ప్రాంత శాఖ సభ్యులు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం రూరల్ కార్యవర్గ సభ్యులు కొండా ప్రసాద్ మాట్లాడుతూ విద్యా ఉపాధి కార్మిక రైతాంగ ఇళ్ల స్థలాలు గట్టిల్లు స్థానిక సమస్యలపై మహాసభలో చర్చలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర కేంద్రా ప్రజా వ్యతిరేక ప్రభుత్వ విధానాలపై చర్చి జరిపి రాబోయే రోజుల్లో మరిన్ని పోరాటాలకు నాయకత్వం వహించి ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. శాఖ కార్యదర్శి కష్ణమూర్తి ,ఏ తిరుపాల్ ,టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

31వ డివిజన్‌లో..సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని 31 డివిజన్ అక్కచెరువుపాడు టీడ్కో ఇల్లు దగ్గర సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఆ ప్రాంత శాఖసభ్యులు మాస్ క్యాంపియన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు బి నాగేశ్వర్ రెడ్డి, 31 డివిజన్ సిపిఎం శాఖ కార్యదర్శి మల్లా సుధాకర్ ,పార్టీ సభ్యులు జి మల్లికార్జున ,చంద్ర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

30వ డివిజన్‌లో.. ఫిబ్రవరి1,2,3 తేదీలలో నగరంలో మూడు రోజుల పాటు జరుగునున్న సిపిఎం పార్టీ 27వరాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ 30వ డివిజన్ డాక్టర్ రామచంద్రా రెడ్డి నగర్‌లో స్థానిక సిపిఎం శాఖ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు.

ఆకట్టుకున్న రెడ్‌షర్ట్ వలంటీర్లు

ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో నగరంలోని అనిల్ గార్డెన్స్‌లో మూడు రోజుల పాటు నిర్వహించినున్న సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలను జయప్రదం చేయాలని ఆకాంక్షిస్తూ ఆ పార్టీకి చెందిన రెడ్‌షర్ట్ వలంటీర్లు నిర్వహించిన కవాతు నగర వాసులను ఆకట్టుకుంది. గురువారం నగరంలోని విఆర్‌సి క్రీడా మైదానం నుంచి ఆర్‌టిసి ప్రధాన బస్టాండ్ వరకు నిర్వహించిన ఈ కావాతును సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, రూరల్ కమిటీ సభ్యులు కట్టా సతీష్ ప్రారంభించారు. ఈ కవాతు కార్యక్రమంలో జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్, ముఠా వర్కర్స్ యూనియన్, రూరల్ సిపిఎం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, రూరల్ కమిటీ సభ్యులు కట్ట సతీష్ మీడియాతో మాట్లాడుతూ ప్రపంచంలో మారిన పరిణామాలకు తగ్గట్టుగా నేడు కమ్యూనిస్టు పార్టీలు సోషలిజం వైపు ప్రజలను మలుచుకునే దానికి ఆలోచనలు కసరత్తు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇప్పటికే పలు దేశాలలో వామపక్ష భావజాలను నమ్మి ఆయా ప్రాంత ప్రజలు నమ్మి ఆదిశగా అడుగులు వేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో భారతదేశంలో కూడా నిరంతరం మతోన్మాదానికి వ్యతిరేకంగా, సామ్రాజ్యవాదానికి పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా, కార్మిక హక్కుల కోసం.. ప్రజల సమస్యల పరిష్కారం కోసం.. అలుపెరుగని పోరాటాలు సిపిఎం నిర్వహిస్తుందని గుర్తు చేశారు. ఈ ప్రత్యేక పరిస్థితుల్లో నెల్లూరులో నాలుగు దశాబ్దాల అనంతరం ఈ ఏడాది ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో జరిగే సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ మహాసభల చివర రోజు నగరంలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే మహా ప్రదర్శన, బహిరంగ సభకు నగర, రూరల్ ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు ప్రజా సంఘాలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రూరల్ కార్యదర్శి వర్గ సభ్యుడు కొండ ప్రసాదు,17,డివిజన్ శాఖ కార్యదర్శి ఎస్‌కె. నజీర్, 23వ డివిజన్ సిపిఎం శాఖ కార్యదర్శి ఒంగోలు సుధీర్, కష్ణమూర్తి, మాలకొండయ్య, కటకం పెంచలయ్య పాల్గొన్నారు.